# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






విజయవాడ | సంపుటి:13 | సంచిక:221 | బుధవారం | జనవరి 08, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




## సేవ చేయాలనే యోచనతోనే

# రాజకీయాల్లోకి రావాలి

### కుప్పంలో జన నాయకుడు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

-సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు

-కుప్పం టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన అధినేత

-జన నాయకుడు కేంద్రం ప్రారంభించి, పనితీరుపై పరిశీలన

2

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా !

## షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ:ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ షెడ్యూల్ విడుదల చేసింది. జనవరి పదో తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుంది. మొత్తం 70 నియోజకవర్గాల్లో ఒకే దశలో ఫిబ్రవరి ఐదో తేదీన ఎన్నికలు జరుగుతాయి.కాగా ఫిబ్రవరి ఎనిమిదో తేదీన ఫలితాలు వెల్లడవుతాయి. షెడ్యూల్ విడుదల సందర్భంగా ఈవీఎంలపై వచ్చిన ఆరోపణలను సీఈసీ రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. యువత ఈ ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.ఢిల్లీ శాసనసభ పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగుస్తుంది. దీంతో ఇక్కడ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజేంద్ర కుమార్ కు ఇది చివరి అసైన్‌మెంట్. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆయన రిటైర్ కాబోతున్నారు. అంతేకాదు ఈ ఏడాది జరగనున్న తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే మొత్తం 70 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ సమన్వయకర్త, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. కాగా కేజ్రీవాల్‌పై బీజేపీ టికెట్‌పై పర్వేష్ సాహిబ్ వర్మ పోటీ చేస్తున్నారు. అలాగే కల్కాజీ నియోజకవర్గం నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ముఖ్యమంత్రి ఆతీశీ పోటీ చేస్తున్నారు. కాగా ఇక్కడ్నుంచి బీజేపీ టికెట్‌పై రమేష్ బిధూరీ పోటీ చేస్తున్నారు.ఢిల్లీలో కొంతకాలం కిందటే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ ఎన్నికలను భారతీయ జనతా పార్టీ అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని రెండు పార్టీలు తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించాయి. ఢిల్లీలో వరుసగా రెండు టర్మ్‌లు ఆమ్ ఆద్మీ పార్టీయే అధికారంలో కొనసాగుతోంది. 2020 ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం 70 నియోజకవర్గాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 62 సీట్లు దక్కించుకుంది. బీజేపీ కేవలం ఎనిమిది సీట్లకే పరిమితమైంది. కాగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఒక్క సీటు కూడా దక్కలేదు. మూడోసారి కూడా విజయకేతనం ఎగరేయాలని ఆప్ గట్టి పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగా ఢిల్లీ ఎన్నికలకు కేజ్రీవాల్ చాలా కిందటే కసరత్తు ప్రారంభించారు.

మిగతా 2లో



## 10 నుండి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలు.. భారీగా ఏర్పాట్లు

-జనవరి 9న ఎస్ఎస్ డీ టోకెన్ల జారీ

-3వేల మంది పోలీసులు, 1550 మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు

-ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా 12వేల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ పాయింట్లు

-ఇతర భక్తులకు ఇబ్బంది కలగకుండా టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులు మాత్రమే నిర్దేశించిన తేది, సమయం ప్రకారం క్యూలైన్ వద్దకు రావాలని విజ్ఞప్తి

-టీటీడీ ఈవో జె.శ్యామలరావు

2



## గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధి కోసం 'స్వనీతి' ఒప్పందం


-గ్రీన్ ఎనర్జీ రంగంలో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

-మంత్రి లోకేశ్ సమక్షంలో స్వనీతి, ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయూ

-పరిశోధన, డేటా, పబ్లిక్ సర్వీస్ డెలివరీలో స్వనీతి ఇనిషియేటివ్ సంస్థకు గొప్ప అనుభవం

2

## భారత్ పోల్ పోర్టల్‌ను ప్రారంభించిన అమిత్‌షా






## నేడు విశాఖకు ప్రధాని

2

2



## క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

2



## నటి జెత్వాని కేసులో ఐపీఎస్ అధికారులకు బెయిల్

2



## కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు

# పెరిగిపోతున్న వివాహేతర సంబంధాలు

### రోజు రోజుకు దిగజారుతున్న కుటుంబ సంబంధ బాంధవ్యాలు





(ప్రజాభూమి స్పెషల్ కరస్పాండెంట్ ఏలూరు)

ఆంధ్రప్రదేశ్ పాశ్చాత్య పోకడలతో సమాజం ఎటు వెళ్తోంది. రోజురోజుకు మానవ సంబంధాలు మట్టిలో కలిసిపోతున్నాయి. అగ్నిసాక్షిగా బంధువుల సమక్షంలో చేసుకున్న పెళ్లిళ్లకు విలువ లేకుండా పోతోంది. కట్టుకున్న భార్యలను, కలకాలం కలసి ఉండాల్సిన భర్తలను విస్మరిస్తూ వివాహేతర సంబంధాలతో కాపురాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఫలితంగా కడుపున పుట్టిన పిల్లలు, తమ పై ఆధారపడిన కుటుం బాలు రోడ్డున పడే పరిస్థితులు నెలకొంటున్నాయి. పెరిగిపోతున్న వివాహేతర సంబంధాలు.. రెండు తెలుగు రాష్ట్రాలలో వివాహేతర సంబంధాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.ఫలితంగా పచ్చని కుటుంబాలు ఆగం అవుతున్నాయి.వివాహేతర సంబంధాలకు అడ్డుగా మారుతున్నారని,సొంత భార్య,భర్తలనే హతమారుస్తున్నారు. దాంతో కుటుంబాల మధ్య వివాదాలు పెట్రేగిపోతున్నాయి.కొన్ని సంబంధాలు గ్రామాల్లో బహిర్గతం అవుతుండటంతో బహిరంగంగా పంచాయతీలు పెట్టి సెటిల్మెంట్లు చేస్తున్నారు.

మిగతా 2లో



-మట్టిలో కలిసిపోతున్న మానవ సంబంధాలు

-పాశ్చాత్య పోకడలతో సమాజం ఎటు వెళ్తోంది

ప్రజాభూమి

## గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధి కోసం 'స్వనీతి' ఒప్పందం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధి కోసం స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కీలక ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంఓయూ కుదిరింది.ప్రముఖ సామాజిక సంస్థ అయిన స్వనీతి ఇనిషియేటివ్ రాష్ట్రంలో పౌరసేవలను మెరుగుపరిచి, అట్టడుగువర్గాల అభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పన చేస్తుంది. పరిశోధన, డేటా, పబ్లిక్ సర్వీస్ డెలివరీలో అనుభవం కలిగిన స్వనీతి ఇనియేటివ్ సంస్థ సమాజంలో వెనుకబాటుకు గురైన వారి జీవితాల్లో మార్పు కోసం కృషిచేస్తోంది. స్కిల్లింగ్‌కు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌కు పూర్తిస్థాయి మద్దతు ఇస్తుంది. కీలకమైన రంగాలు, పరిశ్రమలను గుర్తించి, స్థిరమైన జాబ్ మార్కెట్‌ను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తుంది.ఈ కార్యక్రమంలో స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్టీ ఉమా భట్టాచార్య, స్టేట్ కన్సల్టెంట్ శివప్రసాద్, అసోసియేట్ తేజ సరియం, పాఠశాల విద్య, స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేశ్ కుమార్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేశ్ కుమార్ పాల్గొన్నారు.

# సేవ చేయాలనే యోచనతోనే రాజకీయాల్లోకి రావాలి



ప్రజాభూమిప్రతినిధి,కుప్పం

కుప్పం టీడీపీ కార్యాలయంలో 'జన నాయకుడు' కేంద్రాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. రెండో రోజు కుప్పంలో పర్యటిస్తున్న సీఎం సమస్యలపై స్థానికుల నుంచి వినతిపత్రాలు సమర్పించేలా కేంద్రం ఏర్పాటు చేశారు. అదే విధంగా 'జననాయకుడు' పోర్టల్ సైతం ప్రారంభించారు. కుప్పం నుంచే సమస్యలు, ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసేలా ఏర్పాట్లు చేశారు.నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలు, వాటి పరిష్కారానికి యత్నించారు. సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. కుప్పం నియోజకవర్గం ఎప్పుడూ టీడీపీనే గెలిపించిందని చంద్రబాబు గుర్తు చేశారు. కుప్పంలో ఇంతవరకు వేరే పార్టీ గుర్తు గెలవలేదని అన్నారు.'జననాయకుడు' పోర్టల్ అందుబాటులోకి తీసుకొచ్చామని, పార్టీ కార్యకర్తలు, నాయకులు తెచ్చిన సమస్యలన్నీ రికార్డవుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు ప్రాముఖ్యత ఉందన్న సీఎం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు.ఎన్నికల్లో కార్య కర్తలు చాలా కష్టపడ్డారు. ప్రజలకు చాలా హామీలిచ్చి ఓట్లు వేపించారు. కార్యకర్తల కష్టాన్ని వృధా కానివ్వనని ఆయన గట్టిగా హామీ ఇచ్చారు. తెదేపా పార్టీ కోసం పనిచేసిన వారు బయపడకండి.. మీ భవిషత్తుపై భరోసా నాది అని చంద్రబాబు అన్నారు. నేడు టీడీపీ అధికారంలోకి వచ్చిందంటే కచ్చితంగా కార్యకర్తల త్యాగమే, వారి త్యాగాలను వృధా కానివ్వమని మరోసారి చెప్పారు. నాకు అన్నిటి కన్నా కార్యకర్తలే ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. వారి ద్వారా వచ్చిన వినతులు నేరుగా తనకు తెలిసేలా జన నాయకుడు కార్యక్రమం రూపొందించామని, వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు చూసేలా చూస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క ఫిర్యాదుకు తప్పకుండా పరిష్కారం చూపిస్తాం. పార్టీకి సంబంధిత సమస్యలు, ప్రభుత్వ సంబంధిత సమస్యలు సమానంగా పరిష్కరిస్తామన్నారు.చాలా వరకు కొంత మంది ఇచ్చిన ఫిర్యాదులే ఇస్తున్నారని కొంచెం సమయం ఇవ్వాలి, తప్పకుండా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని చంద్రబాబు అధికారులను హెచ్చరించారు. చాలా వరకు ప్రభుత్వ పరిధిలో ఉన్న సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించేందుకు అన్ని విధాలా పార్టీ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి తానే స్వయంగా ఎప్పటికప్పుడు పరిశీలిస్తానని చెప్పారు. నా సొంత నియోజకవర్గం పర్యటనకు వచ్చినపుడు తనకు సమస్య అని ఫిర్యాదు అందకుండా చేయాలనే విధంగా ఈ జన నాయకుడు ద్వారా చేయాలన్నదే నా లక్ష్యమని అన్నారు. రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయి. గత ప్రభుత్వం చేసిన వ్యవస్థ విధ్వంసం నుండి బయట పడేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నామన్నారు.ప్రతి ఒక్క నాయకుడు, ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజల్లోనే ఉండి ప్రజా సమస్యలు తీర్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ వ్యవస్థ అత్యంత అధ్వాన్నంగా తయారయ్యిందన్నారు. సమస్యలపై అధ్యయనం చేసి పరిస్కారం చూపే విధంగా చూస్తున్నామన్నారు. మీడియాపై రాజకీయ కక్ష సాధింపుతో పెట్టిన కేసులను సమీక్షించి వారిపై పెట్టిన కేసులు మాఫీ చేసేందుకు ప్రత్యేక జీఓ తెస్తామన్నారు. గత పాలనలో ప్రతిఒక్కరూ బాధితులే.. పార్టీలతో సంబంధం లేకుండా సామాన్య వ్యక్తులు, అధికారులు, మీడియాపై కూడా అనేక కేసులు నమోదు చేసారు. ఆ కేసులపై క్షుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు తెలిపారు.

**కుప్పంకి నేను చేయాల్సింది చాలా ఉంది:**

8 సార్లు తనను గెలిపించిన నియోజకవర్గానికి తాను చేయాల్సింది చాలా ఉందని, ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ ప్రజలకు న్యాయం చేసే బాధ్యత తమదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఇక్కడ 'జననాయకుడు' పోర్టల్ పెట్టుకున్నామని, ఏ అర్జీ వచ్చినా ఎన్ని రోజుల్లో పరిష్కరమనేది పూర్తిగా తెలియాలని సూచించారు. నీతి, నిజాయితీగా రాజకీయాలు చేయాలని సీఎం చంద్రబాబు తెలిపారు. డబ్బు సంపాదించేందుకు రాజకీయాల్లోకి రావాలనే భావన పోవాలని అభిప్రాయపడ్డారు.సమాజానికి సేవ చేయాలనే యోచనతోనే రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. బనకచర్ల వల్ల రాయలసీమ ప్రాజెక్టులకు చాలా ఉపయోగకరమని సీఎం చంద్రబాబు తెలిపారు. గోదావరి నది నుంచి 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని, కృష్ణా నది నుంచి 800 టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని అన్నారు. అనంతపురం జిల్లాకు నీళ్లు ఇస్తే కరవు జిల్లా అనే పేరు ఇక ఉండదని పేర్కొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా !

మొదటిపేజీ తరువాయి

సీనియర్ సిటిజన్లకు అలాగే మహిళలకు అనేక సంక్షేమ పథకా లు ప్రకటించారు. సంక్షేమ పథకాలతో ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ప్రారంభించారు.అయితే ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ ఘోరంగా దెబ్బతింది. ఢిల్లీలోని మొత్తం ఏడు లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక్కదాంట్లోనూ ఆప్ విజయం సాధించలేక పోయింది. కాగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ సమన్వయకర్త అరవింద్ కేజ్రీవాల్ కొంతకాలం కిందట మద్యం కుంభకోణంలో చిక్కుకున్నారు. కేజ్రీవాల్‌పై ఈడీ, సీబీఐ కేసులు నమోదయ్యాయి. కేసులు నమోదు కావడంతో ఆయన జైలుకు కూడా వెళ్లారు. అయితే జైలు నుంచి బెయిల్ పై వచ్చిన తరువాత కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో కేజ్రీవాల్ క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న అతీశీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కసరత్తులో ఆమ్ ఆద్మీ పార్టీ దూసుకుపోవడాన్ని బీజేపీ గమనించింది.ఇందుకు కౌంటర్‌గా అభివృద్ధి మంత్రను ఆలపిస్తోంది. ఇటీవల ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని రామ్‌లీలా గ్రౌండ్‌లో బీజేపీ మొద టి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. అలాగే అశోక్ విహార్‌లోని జైలర్ వాలా బాగ్‌లో ఇన్‌స్టిట్యూట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను లబ్దిదారులకు ప్రధాని నరేంద్ర మోడీ అందచేశారు. స్వాభిమాన్ అపార్ట్‌మెంట్స్ పేరుతో ...ఈ ఫ్లాట్స్ ను నిర్మించారు. తనకు అద్దాల మేడ లేకపో యినా, మురికివాడల నిర్వాసితులకు గౌరవప్రదమైన ఇండ్లను అందించడంలో భాగంగా ఇన్‌స్టిట్యూట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ ఢిల్లీ అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంతేకాదు ఆమ్ ఆద్మీ పార్టీని పరోక్షంగా ప్రస్తావిస్తూ నరేంద్ర మోడీ చురకలు వేశారు. ఇదిలాఉంటే, ఢిల్లీ ఎన్నికల్లో దాదాపుగా ఒంటరిపోరుకు కాంగ్రెస్ పార్టీ కూడా సిద్ధమైంది. ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీతో దాదాపుగా తెగదెంపులు చేసుకున్నంత పని చేసింది కాంగ్రెస్ పార్టీ. గతంలో ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు తెలియచేసినందుకే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందని ఆ పార్టీ సీనియర్ నేత అజయ్ మాకెన్ పేర్కొన్నారు.మొత్తంమీద తన నిజాయితీయే ఈసారి ఎన్నికలలో ఆప్‌ను గెలిపిస్తుందని అరవింద్ కేజ్రీవాల్ భరసాతో ఉన్నారు. అయితే ఆప్‌ను ఇరుకున పెట్టడానికి మద్యం కుంభ కోణాన్ని ఎన్నికల ప్రచారంలో కీలకాంశం చేయడానికి బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

# నటి జెత్వాని కేసులో ఐపీఎస్ అధికారులకు బెయిల్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో పోలీసు ఉన్నతాధికారులకు భారీ ఊరట లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు IPS అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ముంబై హీరోయిన్ జెత్వాని కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆంజనేయులు, కాంతి రాణా టాటా, విశాల్ గున్నికి ఏపీ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. అధికారులతో పాటు ఇబ్రహీంపట్నం మాజీ సీఐ హనుమంతరావు, న్యాయవాది వెంకటేశ్వర్లుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరైంది.ముంబై నటి జెత్వాని వేధింపుల కేసులో ఉన్నతాధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు ఉన్నతాధికారులకు బెయిల్ మంజూరయింది. న్యాయస్థానం షరతులలో బెయిల్‌ను ఆమోదించింది. దర్యాప్తుకు సహకరించాలని షరతు విధించింది.కాగా, ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేసింది.

## క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

పట్నా:జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ పట్నాలోని మేదాంత ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. కాగా బిహార్ సివిల్ సర్వీసెస్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి ప్రశాంత్ కిశోర్ నిరవధిక నిరాహార దీక్షకు దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ప్రశాంత్ కిశోర్‌ను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి గాంధీ మైదాన్ నుంచి తీసుకెళ్లారు. అనంతరం కోర్టు రిమాండ్ విధించడంతో సెంట్రల్ జైలుకు తరలించారు. ఆ తర్వాత హైకోర్టులో బెయిల్ లభించడంతో విడుదలయ్యారు.కానీ నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష చేయడంతో ఆయన ఆరోగ్యం క్షీణించినట్లు తెలుస్తోంది. డీహైడ్రేషన్, ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న పీకేను ఆసుపత్రికి తరలించారు. ఆయన బలహీనంగా ఉన్నారని మెరుగైన చికిత్స అవసరం ఉందని వైద్యులు తెలిపారు. అయితే ప్రశాంత్ కిషోర్ మాత్రం ప్రభుత్వం BPSC పరీక్షను రద్దు చేసే వరకు ఆసుపత్రిలోనే నిరాహార దీక్ష చేస్తానని తేల్చిచెప్పారు.

# భారత్ పోల్ పోర్టల్‌ను ప్రారంభించిన అమిత్‌షా

న్యూఢిల్లీ:అంతర్జాతీయ కేసులు అంత త్వరగా ఒక కొలిక్కి రాక.. సంవత్సరాల తరబడి కోర్టుల్లో కేసులు పేరుకుపోతున్న నేపథ్యంలో కేసులు సత్వరంగా విచారించాలని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం భావించింది. ఇందుకు అనుగుణంగా ఒక సరికొత్త పోర్టల్‌ను తీసుకువచ్చింది. అదే భారత్ పోల్ పోర్టల్. తాజాగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా భారత్ పోల్ పోర్టల్ ను ఆవిష్కరించారు.భారత్‌పోల్ పోర్టల్ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. నేరస్తులను అదుపులోకి తీసుకోవడానికి ఈ భారత్‌పోల్ పోర్టల్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ పోర్టల్‌తో అంతర్జాతీయ కేసుల విషయంలో కొత్త శకం ప్రారంభమైనట్లేనన్నారు కేంద్ర మంత్రి అమిత్ షా.అంతర్జాతీయ కేసుల్లో నిందితులుగా అనేకమంది ఇటీవలికాలంలో పరారీలో ఉన్నారు. దర్యాప్తు సంస్థలకు అందుబాటులోకి రావడం లేదు.

ఈ నేపథ్యంలో సరికొత్త సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకుని, సదరు నేరగాళ్లను అదుపులోకి తీసుకోవడానికి భారత్ పోల్ పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రధానంగా దర్యాప్తు సంస్థలు...వేగవంతంగా అంతర్జాతీయ సహకారం తీసుకోవడానికి ఈ కొత్త పోర్టల్ ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. కాగా భారత్ పోల్ పోర్టల్ రూపకల్పనలో సీబీఐ సహకారం ఎంతగానో ఉంది. కేంద్రం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన దర్యాప్తు సంస్థలు, అంతర్జాతీయ ఇంటర్‌పోల్‌తో చాలా సులభంగా అనుసంధానం అయ్యేందుకు భారత్ పోల్ పోర్టల్ వీలు కల్పిస్తుంది.వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దర్యాప్తు సంస్థలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. ప్రధానంగా తీవ్రస్థాయి నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులు తెలివి మీరారు. మోడరన్ టెక్నాలజీ సాయంతో తాము ఎక్కడ ఉన్నదీ తెలియకుండా వ్యవహరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సవాళ్లు విసురుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నేరగాళ్ల ఎత్తుగడలకు కౌంటర్ వేయాల్సిన అవసరం దర్యాప్తు సంస్థలకు ఏర్పడింది. దీంతో నేరగాళ్ల ఆట కట్టించడానికి మోడర్న్ టెక్నాలజీని అంది పుచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దిశగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు వేసింది. అదే భారత్ పోల్ పోర్టల్. మొత్తంమీద భారత్ పోల్ పోర్టల్ వ్యవస్థతో అంతర్జాతీయ కేసులను సత్వరమే విచారిస్తామన్న ధీమా దర్యాప్తు సంస్థలు వెల్లడిస్తున్నాయి.

# పెరిగిపోతున్న వివాహేతర సంబంధాలు

మొదటిపేజీ తరువాయి

దాంతో ఆ కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో మోహం చెల్లక ఆత్మహత్యల బాట పడుతున్నారు.

రోడ్డున పడుతున్న కుటుంబాలు..వివాహేతర సంబంధాలతో హత్యలు, ఆత్మహత్యలు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. కొన్నేళ్లపాటు సాఫీగా సాగిన కాపురంలో ఈ సంబంధాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. కొందరు విడాకులు తీసుకుని మళ్ళీ పెళ్లిళ్లు చేసుకుంటే మరి కొందరు పగలు, ప్రతీకారాలకు జీవిస్తున్నారు. ఫలితంగా రక్తం పంచుకుపుట్టిన పిల్లలు అనాధలుగా మారుతున్నారు.

అవగా హన కరువు... రెండు తెలుగు రాష్ట్రాలలో విచ్చలవిడిగా పెరుగుతున్న వివాహేతర సంబంధాల సంస్కృతికి అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి.

గ్రామాలు, పట్టణాల్లో సైబర్ నేరాలు, ఆత్మహత్యల పై అవగాహన కల్పిస్తున్నట్టుగానే వివాహేతర సంబంధాల వల్ల కలిగే నష్టాల పై ప్రజలకు అధికారులు, పోలీసులు అవగాహన కల్పించాలి. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ఫార్ములా- ఈ కారు రేసు కేసు వ్యవహారంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఈ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేటీఆర్ కు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న తమ ఎదుట విచారణకు రావాలని మంగళవారం నోటీసు ఇచ్చింది. కాగా గతంలో ఇచ్చిన నోటీసుల ప్రకారం కేటీఆర్ ఇవాళ ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాల్సి ఉంది. కానీ హైకోర్టులో తాను దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్ లో ఉందని తీర్పు వెలువడే వరకు విచారణకు హాజరయ్యేందుకు తనకు సమయం కావాలంటూ నిన్న ఈడీకి కేటీఆర్ ఈ-మెయిల్ ద్వారా కోరారు. కేటీఆర్ విజ్ఞప్తిపై స్పందించిన ఈడీ సానుకూలంగా స్పందించింది. రిజర్వ్ లో ఉన్న తీర్పు ఇవాళ వెలువడింది. ఈ నేపథ్యంలో విచారణ నిమిత్తం రావాలంటూ తాజాగా నోటీసులు జారీ చేసింది.

**ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాం...**

తాజా పరిణామాలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నామాటలు రాసిపెట్టుకోండి. ఈ ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాం. ఈ అబద్దాలు నన్ను దెబ్బతీయలేవు. మీ ఆరోపణలు నన్ను తగ్గించలేవు. కుట్రలతో నా నోరు మూయించలేరు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి దారి తీస్తాయి. నేను న్యాయవ్యవస్థను గౌరవిస్తాను. కాలంతో పాటు నిజాలు బయటకు వస్తాయి' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలు.. భారీగా ఏర్పాట్లు

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల :

తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10వ తేది నుండి 19వ తేది వరకు నిర్వహించనున్న పది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల గురించి మీడి యాకు వివరించారు.10వ తేది నుండి 19వ తేది వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచబడతాయి.జనవరి 10వ తేది ఉదయం 4.30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి. 8 గంటలకు సర్వ దర్శనాలు ప్రారంభమవుతాయి.జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథం పై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. అనంత రం మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు మలయప్ప స్వామి వాహన మండపంలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తాం.తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లలో, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలోని 4 కౌంటర్లలో SSD టోకెన్లు జారీ.జనవరి 9వతేది ఉదయం 5 గంటలకు 10, 11, 12 తేదీలకు సంబంధించి 1.20 లక్షల టోకెన్లను భక్తులకు కేటా యింపు. 13వ తేది నుండి 19వ తేది వరకు ఏరోజుకారోజు టోకెన్లు జారీ. సామాన్య భక్తులకు పెద్ద పీఠ వేస్తూ పదిరోజులకు గాను 4.32 లక్షల ఎస్ఎస్ డీ టోకెన్ల జారీ. తిరుపతిలోని ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణు నివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగి పట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోన లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమల వాసులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎస్ఎస్ డీ టోకెన్లు జారీ.ఇప్పటికే పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 1.40 లక్షల SED టికెట్లను, 19500 శ్రీవాణి టికెట్లను ఆన్ లైన్ లో విడుదల.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్, వృద్ధులు, చంటిపిల్లలు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, ఇతర దర్శనాలు పది రోజుల పాటు రద్దు.తిరుమలలో వసతి గదులు తక్కువగా ఉన్న కారణంగా దర్శన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే క్యూలైన్లలోకి అనుమతి. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు తమకు కేటాయించిన తేది, సమయానికే దర్శనానికి రావాలని విజ్ఞప్తి.దాదాపు 7 లక్షల మందికి పైగా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు.జనవరి 9వ తేదిన అదేరోజు శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలో ఇచ్చే ఎస్ఎస్ డీ టోకెన్లు జారీ నిలిపివేత.

**శ్రీవారి మెట్టు మార్గంలోని టోకెన్ జారీ**

కౌంటర్లు జనవరి 19వ తేది వరకు మూసివేత.ఎక్కువమంది సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఈ పదిరోజులు సిఫార్సు లేఖలు స్వీకరించ బడవు. పది రోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్ లైన్ బుకింగ్ రద్దు. సామాన్య భక్తుల కు సీఆర్వోలో వసతి గదుల కేటా యింపు.8వ తేది నుండి 11వ తేది వరకు 4 రోజుల పాటు తిరుమలలోని MBC, ARP, TBC, కాటేజ్ డోనార్ స్కీమ్ అలాట్మెంట్ కౌంటర్లు మూసివేత. తిరుమలలో ట్రాఫిక్ అంత రాయం ఏర్పడకుండా దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు.యంబీసీ, ఔటర్ రింగ్ రోడ్ , రామ్ భగీచా ఏరియా, పరకామణి భవనం, అర్చక నిలయం సమీపంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు.టికెట్లపై ఎంట్రీ పాయింట్, అలై టింగ్ పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలు ముద్రణ. ఆ వివరాల మేరకు తమకు కేటాయించిన సమయానికే వాహనాల్లో రావాలని భక్తులకు విజ్ఞప్తి.తిరుపతిలో సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల్లో, తిరుమలలో భక్తులకు ఇబ్బంది లేకుండా దాదాపు 3వేల మంది పోలీసులు, 1550 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తో తిరుమలలో 2770 సీసీ కెమెరాలు, తిరుమల తిరుపతి SSD కౌంటర్లలో అదనంగా 50 కెమెరాలతో భద్రతా పర్యవేక్షణ. భక్తులకు ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా మంచినీరు, అన్న ప్రసాదాలు పంపిణీ.

అన్న ప్రసాద కేంద్రాలతో, ఫుడ్ కౌంటర్లు ద్వారా అన్న ప్రసాదాలు పంపిణీ. సాంబారన్నం, పాలు, టీ, స్నాక్స్, మంచి నీరు పంపిణీ చేస్తామని తెలిపారు.

# నేడు విశాఖకు ప్రధాని

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-

బుధవారం విశాఖలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ క్రమంలో పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మొదటి సారి ప్రధాని విశాఖ వస్తున్నారు. బుధవారం సాయంత్రం 4:15 నిమిషాలకు విశాఖకు చేరుకోనున్న మోదీకి ఎయిర్ పోర్టులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలకనున్నారు. ఈ నేపథ్యంలో సాయంత్రం 4.45 గంటలకు మోదీతో కలిసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రోడ్ షోలో పాల్గొననున్నారు.: విశాఖలో రోడ్డు మార్గంలో సిరిపురం కూడలి నుంచి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ వరకు రోడ్ షో జరగనుంది. ఈ ముగ్గురు కలిసి నిర్వహించే రోడ్ షో ప్రధాని పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. రోడ్ షో అనంతరం సాయంత్రం 5.30 గంటల నుంచి ప్రధాని మోదీ బహిరంగ సభ జరగనుంది. ఈ క్రమంలో వివిధ ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.అదేవిధంగా ప్రధాని పలు ప్రాజెక్టులకు, రైల్వే జోన్ ఏర్పాటుకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో ఎన్‌టీపీసీ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ హబ్, నక్కపల్లిలో 2001.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.1876.66 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్కును మోదీ వర్చువల్‌గా శంఖుస్థాపన చేయనున్నారు. మోదీ పర్యటన దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం మోదీ భవనేశ్వర్ వెళ్లనున్నారు. ఆలానే రాత్రి 7.30 గంటలకు సీఎం చంద్రబాబు విజయవాడకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గన్నవరానికి బయల్దేరుతారు.

ప్రజాభూమి



## నాలుగేళ్లుగా నిరాశ్రయమైన.. సంజయ్ నగర్ బాధితులకు ఉపాధిఆశ్రయం'కల్పించాలి

### ప్రభుత్వ అధినేతలకు పౌర సంక్షేమసంఘం లేఖ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ సంజయ్ నగర్ జంక్షన్ ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన 30 ఏళ్ల క్రిందట 104 అడుగుల రోడ్డుగా వున్న అక్కడి రహదారి ప్రక్కన అప్పటి ఎమ్మెల్యే మత్స్యశాఖ మంత్రి మల్లాడిస్వామి 8 మంది బహుజనులకు ఉపాధి చూపించారు. 10 అడుగుల లోతట్టు భూమిని అనేక ఏళ్లుగా ఎత్తు చేసుకుని సెలూన్ టైలరింగ్ సైకిల్ రిపేర్ పాలు టిఫిన్ పాన్ షాప్ లను మున్సిపల్ అనుమతితో బడ్డీలు పెట్టించారు. టి ఎస్ నంబర్ 1966 /39.6 చదరపు అడుగుల్లో బ్లాక్ నంబర్ 44 గా వార్డు నంబర్ 2 గా సూర్యారావుపేట కు చెందిన పర్లోపేటగా అక్కడి మిగులు 200 గజాల స్థలంతో కలుపుకుని 380 అడుగుల పైమేరకు వుండగా అది బడ్డీలు నిలుపుకున్న వారిది కాదని ఇతరులకు చెందిన కొందరి ఆసామీల స్థలంగా భావించిన కార్పోరేషన్ గత 2021 కరోనా లాక్ డౌన్ లో మేడే రోజున వీరి బడ్డీలను కరెంటు కనెక్షన్లను ప్రొక్లైనర్లతో తొలగించడంతో వీరి కుటుంబాలు వీధిన పడ్డారు. ఆ స్థలం అపరిచితుల ఆస్తి కాదని ఇటీవల నగర పాలక సంస్థ స్వాధీనం చేసుకుని ప్రభుత్వ స్థలంగా బోర్డు నెలకొల్పింది. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యాలయ ఇన్ ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ను సంజయ్ నగర్ బాధితులు కలిసి పౌర సంఘం ఆధ్వర్యంలో పోరాడిన ఫైల్స్ దాఖలు చేశారు. యుద్ధప్రాతిపది కన స్పందించిన జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ బాధితులను పిలిపించి జిల్లా ఎస్ పి రిజిస్ట్రార్ ద్వారా దర్యాప్తు నిర్వహించి కార్పోరేషన్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించారు. అప్పటి ఆందోళనలో బాధితుల పక్షాన పౌర సంక్షేమ సంఘం నిలబడింది. మానవ హక్కుల సంఘానికి హైకోర్టుకు దస్త్రాలు దాఖలు చేయించింది. పూర్వ పరాల రికార్డు లను పరిశీలించి బాధితుల గోడును అవగాహన చేసుకుని ప్రభుత్వ చర్యలకు పూనుకోవడం పట్ల మర్రెడ్డి శ్రీనివాస్ ను కలిసిన పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రస్తుతం 80 అడుగుల రోడ్ మార్జిన్ గా వున్న ఇక్కడి స్వాధీన స్థలం బయట 8 మంది బాధితులకు కరెంటు కనెక్షన్ల మంజూరుతో బడ్డీలు నిలుకునే అవకాశం ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. కోర్టు వ్యాజ్యాలు ఉన్నట్టయితే 8మంది బహుజనులకు వివిధ ప్రాంతాల్లో అవకాశం వున్న చోట 4ఐ6 సైజు బడ్డీ కొట్లు నిలుపుకునే చర్యలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారికి బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. పునరావాసం లేకపోవ డం వలన పలివెల ఆదినారాయణ మాదా బత్తుల నరసింహ మూర్తి కట్టా వీరబాబు పొట్నూరి వీరబాబు బిరదా చక్రం ఆల్లాడి శ్రీను కుటుంబాలు నాలుగేళ్ల నుండి ఆర్థిక అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నా రు. మున్సిపల్ అద్దె అడ్వాన్సులు చెల్లించే ఆర్థికస్థితి లేనందున వీరి ఉపాధికి తగిన ఆశ్రయాలు కల్పించి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పంపిన వినతి పత్రాల్లో కోరారు. వీరిలో ఒకరు ఎస్ సి ముగ్గురు బి సి ఇరువురు ఒసి వర్ణాలు గా వున్నరు

## పేదవాడికి పట్టెడన్నం కడుపునిండా ఉన్నప్పుడే దేశం సుభిష్టంగా ఉంటుందని

### నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు భోజన వితరణ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదలకు రెండు రూపాయలకే బియ్యం పంపిణీ చేస్తే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్న క్యాంటీన్ ద్వారా ఎంతో మంది పేదవారికి కడుపు నింపుతున్నారన్నారు అదేవిధంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా మరి భోజన వసతి కల్పించిన తీరు అమోఘం అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పర్చిన అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 957 రోజు కాకినాడ ఫౌండేషన్ కార్యదర్శి పిప్పర దేవానంద్ బాబాజీ మాతృమూర్తి స్వర్గీయ పిప్పర లక్ష్మీ వర్ధంతి సందర్భంగా పేదలకు చికెన్ బిర్యాని అందించారు.రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## సంక్రాంతి వేడుకలకు ముస్తాబవుతున్న ఎస్.అన్నవరం

### రామలింగేశ్వర రావు సారధ్యంలో విస్తృత ఏర్పాట్లు



ప్రజా భూమి తుని

సంక్రాంతి.పల్లె సంస్కృతి సంప్రదాయాలు ప్రతీక.ఏడాదికోమారు. ఎక్కడెక్కడో ఉన్నవారంతా జన్మభూమి ఒడిలో మూడురోజు సేదదీరతారు.భోగి,సంక్రాంతి,మకర కనుమ ఈమూడురోజులూ బంధుమిత్రులు అంతా ఫుల్ జోష్ లో ఆట పాటలతో మునిగిపోతారు.అందుకేసంక్రాంతి సంబరాలకు కేరాఫ్ గా నిలిచేలా ఎస్.అన్నవరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఏర్పాట్లును తెలుగు దేశం సీనియర్‌నేత పోలిశెట్టి రామలింగేశ్వర రావు పర్యవేక్షణలో శరవేగంగా జరుగుతున్నాయి.ఆటపాటలకువేదిక రూపుదిద్దుకుంటోంది.మరో వైపు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు.కూటమి నాయకులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు.శేషాద్రి నగర్ ముదురోజుల పండుగ పండుగే

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కోరిన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

వచ్చే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఆయన కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కాలం లో రోడ్డు ప్రమాదాల బారిన పడి వాహన చోదకులు మృత్యువాత పడుతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న సామర్లకోట–కాకినాడ ఏడిబి రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృశ్యా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం తో పాటు రాత్రి సమయాల్లో లైటింగ్ లేని ప్రదేశాల్లో తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే రాత్రి సమయాల్లో సిబ్బంది గస్తీని మరింత పెంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.



## ప్రభుత్వ విద్యను రక్షించు కోవాలి:మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



యుటిఎఫ్ 17వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు మూడోరోజు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతినిధుల ప్రారంభ సభ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ప్రారంభ సందేశం సందర్భంగా మాది ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ సమానత్వ భావజాలం తెలియాలంటే మన నినాదాన్ని బలంగా వినిపించాలన్నారు. సమాన భావజాల వ్యాప్తి జరిగితేనే మనం అనుకున్న విద్యా విధానం అమలుచేయగలమని చెప్పారు. కర్తవ్య నిర్వహణకు మన భావజాలం వ్యాప్తి చెందాలన్నారు. తీర్మానం చేసి అమలు చేయాలంటే మనకు వాళ్ళే గతి అనే భ్రమను వీడాలన్నారు. అప్పుడే ప్రభుత్వ విద్య బతుకుతుందన్నారు. ప్రజల భావజాలంపై అధికృత మీద మనకు అదుపు లేకపోవడం వల్ల రాష్ట్ర విభజన విషయంలో మనం అన్నదమ్ముల్లా విడిపోయా మన్నారు. ఉపాధ్యాయులు ముఖ్యంగా దీనిని గమనించాలన్నారు. జగన్, చంద్రబాబు ఇద్దరు నమ్మకమైన ప్రాణమిత్రులని, 2047 డాక్యుమెంట్‌లో విద్యను బలోపేతం చేయడం కానీ ఖాళీలను భర్తీ చేయడం కానీ లేవన్నారు. ఈ రెండు రాజకీయ పార్టీలే మనకు గతి అనే భ్రమను వీడాలని కోరారు.

మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 50 ఏళ్ల ఉపాధ్యాయ ఉద్యమంలో తాను కూడా భాగస్వామ్యం అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థని పూర్తిగా నాశనం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వమైనా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేయాలని కోరారు. అయితే ఈ ప్రభుత్వం 24 వేల స్కూళ్లను ఏకో ఉపాధ్యాయ పాఠశాలలుగా మార్చాలని ప్రయత్నాలు చేస్తుందని దానిని తిప్పికొట్టేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు విద్యను, ప్రైవేటు వైద్యాన్ని మధ్యతరగతి ప్రజలు సైతం అంగీకరించే విధంగా ప్రభుత్వాలు సఫలం అయ్యాయన్నారు. గుంతలు పూడ్చడానికి అవకాశం ఇచ్చామని కాంట్రాక్టర్లకు చెప్పి టోల్ ప్లాజాలను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుంచి ముక్కు పిండి సొమ్ములు వసూలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం చేయడం శోచనీయమన్నారు. వచ్చే ఐదారేళ్లలో ప్రభుత్వ విద్యారంగం మరింతగా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాబోవు గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మనకు ప్రజాబలం మెండుగా ఉందని చెప్పారు. యూటీఫ్ నాయకునిగా, కార్యకర్తగా కర్తవ్యాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బోధన పనులతో సహా ప్రజలతో నిరంతరం మమేకం కావాలన్నారు. అంతే కాకుండా నిరంతరం అధ్యయనం చేయాలని, క్రియాశీలక పోరాటాలు కొనసాగించాలని పిలుపునిస్తూ మరోసారి స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి స్వర్ణోత్సవ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసి సౌహార్ద సందేశం ఇచ్చారు. సమాజంలో ఏదైనా మార్పు రావాలంటే గురువుల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ఉపాధ్యాయులంతా కూడా సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. తమ తల్లిదండ్రులు కూడా కడప జిల్లాలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిపారు. గురువులు తమ వృత్తి ద్వారా గౌరవాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల యూటిఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని వివిధ వర్గాల మహిళల మెరుగైన జీవనోపాధికి వినూత్న ప్రాజెక్టులు అమలుకు కృషి చేయాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

ప్రజాభూమి భీమవరం



మంగళవారం జిల్లా కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో మహిళల ఉపాధికి అవసరమైన ప్రాజెక్టులపై గ్రామీణ్ ఫౌండేషన్ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని విభిన్న వర్గాల మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వినూత్న ప్రాజెక్టులను అమలు చేయడంతో పాటు, అవసరమైన శిక్షణను అందించాలని సూచించారు. వాటి ద్వారా ఆదాయ మార్గాలు మెండుగా ఉండాలన్నారు. జిల్లాలో వర్మీ కంపోస్ట్ ఎగుమతులకు అవసరమైన సహాయాన్ని అందించడం, డ్రోన్లు ఎగరవేయడానికి అవసరమైన శిక్షణ, డోన్ లను సమకూర్చడం, డిజిటల్ ఫైనాన్స్ అవకాశాన్ని పెంచడం తదితర ప్రాజెక్టుల రూపకల్పనకు ఆలోచన చేసి అమలకు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఎస్ హెచ్ జి గ్రూపులో చురుకైన పాత్ర పోషిస్తున్నాయని, వారి ద్వారా జిల్లా నుండి మారుమూల గ్రామ ప్రాంతం వరకు వేగవంతమైన చర్యలు చేపట్టవచ్చు అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం డ్రోన్ల వినియోగం పంటల సాగులో అద్భుత ఫలితాలను ఇవ్వనున్నాయని, తక్కువ ఖర్చు, పెట్టుబడితో పంటల సస్యరక్షణ చర్యలకు ఉపయోగపడతాయన్నారు. పంటల సాగుకు వ్యవసాయ కూలీల కొరత ఎక్కువగా ఉందని, లోటు భర్తీకి మహిళలను ప్రోత్సహించి డ్రోన్స్ వినియోగానికి శిక్షణను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాల్వలో, డ్రైన్స్ లో గుర్రపు డెక్క ప్రధాన సమస్యగా ఉండటంతో పాటు దీన్ని నిర్మూలించడానికి ప్రతి సంవత్సరం కొట్లాది రూపాయలను ఖర్చు చేయాలిసి వస్తుందన్నారు. గుర్రపుడెక్క ఫైబర్ ను వినియోగించి ఏ విధమైన ఉత్పత్తులను తయారు చేయవచ్చో ఆలోచన చేయాలన్నారు. అలాగే జిల్లాలో డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రతరంగా ఉందని చెత్తను వర్మీ కంపోస్ట్ గా మార్చి జపాన్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలకు అనుగుణంగా ఎగుమతులకు ప్రోత్సాహం అందించాలన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన యానాది, ఎరుకల కుటుంబాలలోని మహిళలకు మెరుగైన జీవన ఉపాధి కల్పించేందుకు అనుగుణంగా ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. జిల్లాలో ఎఫ్.పి.ఓ.డబ్ల్యూ ల అభివృద్ధికి సాంకేతిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామీణ ఫౌండేషన్ సీనియర్ ప్రోగ్రాం డైరెక్టర్ అరిందం దాస్ గుప్తా మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ, కృష్ణ, విశాఖపట్నం జిల్లాలలో సి ఎస్ ఆర్ ఫండ్స్ తో గ్రో ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. మూడు నెలల కాలవ్యవధిలో 5 వేల మంది మహిళా రైతులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది, మరో 10 లక్షల మంది చిన్న, సన్న కారు రైతులకు సహాయం చేసేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గోద్రెజ్ ఫండ్స్ కింద రెండు ప్రోగ్రాంలను రూపొందించడం జరిగిందని గోద్రో ఆగ్రో వెట్ కార్యక్రమం కింద 10 మండలాల్లోని 100 మంది మహిళ ఔత్సాహిక వేత్తలకు జీవనోపాధిపై శిక్షణ అందించి, తద్వారా 5 వేల మంది చిన్న కారు రైతులకు సహాయం చేసేలా రూపొందించడం జరిగిందన్నారు. ఈఏఈలు అందరూ వ్యవసాయ సంబంధిత వ్యాపారాలు మాత్రమే చేయాలని సూచించారు. మహిళల జీవనోపాధి, సాధికారతపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నందుకు గ్రామీణ్ బృందం సభ్యులు జిల్లా కలెక్టర్ ను అభినందించారు. సమావేశంలో గ్రామీణ్ ఫౌండేషన్ సీనియర్ ప్రోగ్రాం డైరెక్టర్ అరిందం దాస్ గుప్తా, రీజినల్ డైరెక్టర్ సక్యూబ్ ఖాన్, నాలెడ్జ్ ఆఫీసర్ ఎస్.డేవిడ్ బ్రైనర్డ్, ఎస్.పి.ఎం ఎం.ఆనంద్ నాయక్, ఎస్.డి ఆసియా, డి ఆర్ డి కుసుమ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభ దినాలలో యువత సాంప్రదాయ క్రీడలతో ఉల్లాసం

### యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.

### క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం.

### ప్రత్తిపాడు సిఐ బి సూరి అప్పారావు





కార్యక్రమంలోనగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పిండ్రాల శ్రీను యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెద్దబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కో చైర్మన్ జొన్నాడ వీరబాబు, ఏలేశ్వరం ఎస్ ఐ ఎన్ రామలింగేశ్వర రావు, సిబ్బంది ఉన్నారు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ప్రత్తిపాడు సి ఐ బి సూరి అప్పారావు అన్నారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన క్రీడోత్సవాలను ఆయన ఏలేశ్వరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ఆవరణలో మంగళవారం వాలీబాల్ కోర్టుని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ సూరి అప్పారావు మాట్లాడుతూ యువత కోడిపందాలు గుండాట చిత్తులాట పేకాట వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబాలతో సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సాంప్రదాయ క్రీడలైన కబాడీ కో కో గోళీలాట,గాలి పాఠాలు గోటి బిల్లాట ముగ్గుల పోటీలు పాటల పోటీలు పరుగు పందాలు వైకుంఠ పాలి తదితర ఆటలు యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ



## జర్నలిస్ట్ ముఖేష్ చంద్రాకర్ గుండెను చీల్చి హత్య చేసిన నేరస్తులకు ఉరిశిక్ష విధించాలి

### పౌరసంక్షేమసంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఛత్తీస్ ఘడ్ బస్తర్ జిల్లాకు చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ (33) గుండెను చీల్చి దారుణంగా హత్య చేసిన నిందితులకు ఉరిశిక్ష విధించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేసారు. నిందితుడు సురేష్ చంద్రాకర్ ఇంటి సెప్టిక్ ట్యాంక్ లో మృతదేహం లభ్యం కాగా పోస్టు మార్టం రిపోర్టులో దారుణంగా కొట్టి గుండెను చీల్చి కాలేయం ముక్కలు చేసినట్లుగా వెలువడిన నివేదిక అత్యంత భయానకంగా వుందన్నారు. రూ.120 కోట్ల రోడ్ల ప్రాజెక్టు లో జరిగిన భారీ స్కామ్ ను గత నెల 25 న జాతీయ చానల్స్ లో వెలుగులోకి తెచ్చిన ఘటనను తట్టుకోలేక సంబంధిత కాంట్రాక్టర్ కొంత మంది తో కలిసి తన ఇంటిలో పాశవిక దురాగతనాకి పాల్పడటం అత్యంత హేయంగా వుందన్నారు. జనవరి 1న ముఖేష్ అదృశ్యం కాగా 3న మృతదేహం లభ్యం కావడం 5న హైదారాబాద్ లో అరెస్టు చేయడం 6న బీజాపూర్ లో విచారణ జరపడం వలన విషయాలు బహిరంగం కాబడ్డాయన్నారు. భారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్యానికి నాల్గవ స్థంభంగా నిలిచిన జర్నలిస్ట్ లపై జరుగుతున్న దారుణ హత్యాకాండలపై పార్లమెంట్ లో చర్చ జరగాలన్నారు. దారుణ మరణానికి గురైన జర్నలిస్ట్ ముఖేష్ చంద్రాకర్ కుటుంబానికి కోటి రూపాయల ప్రభుత్వ సహాయం కల్పించి సాహసోపేతమైన జర్నలిజం విలువలను గుర్తించేందుకు వీలుగా అతనికి మరణానంతర కీర్తిగా రిపబ్లిక్ డే ప్రభుత్వ అవార్డు ప్రకటించాలన్నారు

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ 3కోటి 85లక్షల 61లక్షల 549లు

ప్రజా భూమి, ద్వారకాతిరుమల



శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. స్థానిక ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో మంఖళవారం ఉదయం ఆలయ ఇన్చార్జి ఈ వో వేంద్ర త్రినాధ రావు ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 40 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపు లో శ్రీ వారికి నగదు రూపేణ రూ3,85,61,549లు ఆదాయం లభించినట్లు ఆలయ ఇన్చార్జి ఈవో త్రినాధ రావు తెలిపారు.అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 383 గ్రాముల బంగారం,12-008 కేజీల వెండి లభించినట్లు ఈ ఓ పేర్కొన్నారు. పాత నోట్లు 500(23),1000(4),2000(7), అలాగే 20 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ క్రమంలో అన్ని విభాగాల సూపర్డెంట్లు, ఆలయ సిబ్బంది, సేవకులు, పాల్గొన్నారు.

## పోలవరం శాసనసభ్యులు పుట్టిన రోజు వేడుకలకు ఆహ్వానం..

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం శాసన సభ్యులు కూటమి ఎంఎల్ఏ చిర్రి బాలరాజు పుట్టిన రోజు వేడుక(జనవరి 8 బుధవారం) జీలుగుమిల్లీ మండలం బర్రింకల పాడు గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది ఆయన చెప్పారు. నియోజకవర్గం లోని కూటమి నాయ కులు, అధికారులు, అన్ని శాఖల ఉద్యోగస్తులు, వర్తక సంఘంలు,వివిధ పార్టీల నాయకులు,ప్రజలు అందరు తప్పకుండా రావాలని కోరారు.శాసనసభ్యులు పుట్టిన రోజు వేడుకలు సంధర్బంగా క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ , ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ , పలు ఎంఎల్ఏ చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అనంతరం విందు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## జాబ్ మేళాలో 16 మంది ఎంపిక

ప్రజాభూమి,కామవరపుకోట

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో కామవరపుకోట మండలం తడికలపూడిలోని మహిళా ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా 45 మంది యువత హాజరు కాగా వారిలో 16 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఏలూరు జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబుతెలిపారు. . ఈ జాబ్ మేళా లో హెూమ్ కేర్ సర్వీసెస్, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ బి.రిబాకా శామ్యూల్, సిడెప్ జెడిఏమ్ పార్థ సారథి, జిల్లా ప్లేస్మెంట్ అధికారి కె ప్రవీణ్ , కోఆర్డినేటర్ కార్తీక్ పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలి


ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని, సహకరించి, ఆదుకోవాలని జంగారెడ్డిగూడెం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మందిరెడ్డి రవీంద్ర కుమార్ కోరారు. బుట్టాయగూడెంలో కరాటం కృష్ణమూర్తి గార్డెన్ లో జంగారెడ్డిగూడెం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంమంగళవారం నిర్వహించారు. ముందుగా కెమేరా సృష్టి కర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణంలో ఫోటో ,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కు కమ్యూనిటీ హాలు నిమిత్తం ప్రభుత్వం స్థలం మంజూరు చేయాలని కోరారు.ఫోటో,వీడియో కెమేరా లు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ ల ద్వారా రుణాలు మంజూరు చేయాలని అన్నారు .అనంతరం సభ్యులకు కెమేరా సృష్టి కర్త లూయిస్ డాగురే చిత్ర పటాలను, ఐడి కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వై.సూరిబాబు, కార్యదర్శి సి హెచ్.జగన్,కోశాధికారి సి హెచ్.ప్రసాద్,గౌరవ సలహాదారులు డి.చంఢీశ్వరరావు , కె.సోమరాజు,కె. బాలు,పలు మండలాలకు చెందిన ఫోటో,వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దొంగతనాలు జరుగుతున్నాయి

ప్రజాభూమి, వి.ఆర్.పురం





హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మండలంలోనీ వివిధ హిందువుల ఆలయాల్లోని విగ్రహాలను దొంగలు దోచుకుపోవటం జరుగుతున్నాయని, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు ఆరోపించారు. స్థానిక రేకపల్లి కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణం నందు ఆవిష్కరించిన సుబ్రహ్మణ్య స్వామి విగ్రహంనీ సోమవారం రాత్రి తెల్లవారు జామున దొంగలు అపహరించుకు పోయారు. కోట మైసమ్మ ఆలయం వద్ద దొంగతనం జరిగిన నేపథ్యంలో మండలంలోని కొందరు హిందువులు కోట మైసమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం నిరసనలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇదే గుడిలో గత నెలలో నాగబంధం విగ్రహం కూడా దొంగలు దొంగలించకపోయారని, అలాగే ఈ విధంగా దొంగలు ముఠా మండలంలోనీ శ్రీరామగిరిలో లక్ష్మణ పంచలోహ విగ్రహాలు, వడ్డిగూడెం గ్రామంలో సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం, ఇప్పుడు రేకపల్లి కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో విగ్రహాలు దొంగిలించి హిందువుల మనోభావాలను దెబ్బతీసీ హిందువులను రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని, లేకపోతే తీవ్ర ఆగ్రహానికి ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, కామేశ్వరి, దుర్గాప్రసాద్, బి రాజు, శంకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి గ్రామంలోని తెప్పోత్సవంకు భక్తులు తరలిరండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం





మండలంలోని పుణ్యక్షేత్రమైన శ్రీరామ్ గిరి గ్రామం వద్ద శబరి గోదావరి సంఘము తీరాన వెలసి ఉన్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి పురాతన దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ నెల 9వ తారీకు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు తెప్పోత్సవం కార్యక్రమానికి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ తెప్పోత్సవం కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారనీ, భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీరామచంద్ర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, అదేవిధంగా పదో తారీకు శుక్రవారం నాడు ఉత్తర ద్వార దర్శనానికి నాలుగు దిక్కుల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరాలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి సుదర్శన్ రావు, సవలం రాజేంద్ర ప్రసాద్, కోట్ల బాలయ్య, ముత్యాల రాంబాబు, కోట్ల మోహన్ రెడ్డి, నాల్లారపు సత్యనారాయణ, కుందూరు పావని, బొర్రా నరేష్ కుమార్, ముత్యాల జలబాబు, పెట్టా వెంకన్న, పెట్టా. నాగేంద్ర బాబు, పాల్గొన్నారు.

## మాలల భవన నిర్మాణానికి సహకరిస్తా...ఎమ్మెల్యే బడేటి చంటి

### రూ.1 లక్ష సొంత నిధులు మంజూరు...

ప్రజాభూమి,ఏలూరు:

మాలల సంఘ భవన నిర్మాణానికి తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జన్మభూమి పార్క్ వద్దగల మాలల సంఘ భవనాన్ని ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి సందర్శించారు. తొలుత తన సొంత నిధులనుండి రూ.1 లక్ష నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణంలో తన వంతు సహాయం చేస్తానని, తెలిపారు. మాలల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు సుమతి బాలాజీ, ఎస్సీ సెల్ కార్పొరేషన్



రాష్ట్ర డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, పళ్లెం ప్రసాద్, అలాగా రవికుమార్, రాగోలు సురేష్, సరిపల్లి పెద్దిరాజు, చిప్పాడ మున్ని, బత్తిన వనిత, తుళ్ళి మల్లి మని,ప్రసన్న, పలువురు టిడిపి కార్యకర్తలు, మాలల సంఘం జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## కోడిపందేలు నిర్వహించడం నేరం

### నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయండి- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజాభూమి ఏలూరు,

కోడిపందేలు నిర్వహించడం నేరమని,నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం కోడిపందాల నిషేధ పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సంక్రాంతికి సమయంలో జిల్లాలో సంప్రదాయ ఇంకా చట్టవిరుద్ధమైన కోడిపందాలను నిరోధించే ప్రయత్నాలను ముమ్మరం చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ యాక్ట్, 1974, సెక్షన్ 9(1), సెక్షన్ 9(2)



కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ (డీఎస్పీసీఏ) చైర్మన్ గా జిల్లా కలెక్టర్ నిషేధం అమలుకు గాను పశుసంవర్ధక శాఖ అధికారులు, స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాలు గ్రామ స్థాయిలో జరుగుతున్న కోడిపందేల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తాయన్నారు. కోడిపందేలు నిర్వహించకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం,నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.టి.గోవిందరాజు,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డా.హర్ష, డా.జాహ్నవి ,ప్రభృతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుచున్నదని తాసిల్దార్ సరస్వతి అన్నారు. మంగళవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో రెవిన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. ఈ రెవిన్యూ సదస్సులో పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతలైన కొల్లూరు, గోందురు, పోచవరం గ్రామ ప్రజలు ప్రభుత్వం కల్పించిన పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు సరైనవిగా లేవని, నీరు, విద్యుత్తు, విద్యాలయాలు, స్మశాన వాటికలు వంటివి ఏర్పాటు చేయాలని అక్కడ ప్రజలు కోరారు. అంతేకాదు పునరావాస కాలనీలో కల్పించిన వ్యవసాయ భూములు పంటలు పండించడానికి అనుకూలంగా లేవని, పోడు భూములకు, ఫారెస్ట్ రిసవర్డ్ భూములకు కూడా భూమికి భూమి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి మండల స్థాయి అధికారులు పాల్గొ న్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ దేహ ధారుడ్య పరీక్షలు

ప్రజాభూమి ఏలూరు,

ఏలూరు జిల్లా పోలీస్ కానిస్టేబుల్ దేహ ధారుడ్య పరీక్షలు 7 వ తేది ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ పర్యవేక్షణలో ప్రారంభం.పురుష దేహ ధారుడ్య పరీక్షల నిర్వహణసాంకేతిక పరిజ్ఞానం, సీ.సీ.టీవీ పర్యవేక్షణ, డ్రోన్ కెమేరాలు ద్వారాపారదర్శకత మరియు నిష్పక్ష పాతముగా దేహ ధారుడ్య నిర్వహణ చేస్తున్న పోలీసు అధికారులు. APSLPRB 600 మంది అభ్యర్ధి లకు హాల్ టికెట్ ఇవ్వగా 419 మంది అభ్యర్థులు హాజరు కాగా వారిలో 270 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారుదేహ ధారుడ్య పరీక్షలను APSLPRB యొక్క నిబంధనల ప్రకారం నిర్వహణ, అభ్యర్థుల యొక్క పోటీ పరీక్షల కోసం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు, ఏ.బి.ఓ. ఎస్.టి



కమ్యూనిటీ సర్టిఫికెట్లను దేహ దారుడ్య పరీక్షలకు హాజరయ్యా అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావలెను, అభ్యర్థులు వారి యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను దేహ దారుడ్య పరీక్షలకు హాజరయ్యే వారు తప్పనిసరిగా తీసుకురావలెను, ఆప్పిల్ చేసుకున్నటు వంటి అభ్యర్థులు ది 09.01 2025వ తేదీ నాడు నిర్వహించే దేహ దారుడ్య పరీక్షలకు హాజరవ్వాలని ఏలూరు జిల్లా ఎస్పీ ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ తెలిపారు

## అలివేరు పంచాయితీలో ఏకగ్రీవంగా పీసా కమిటీ ఎన్నికలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



అలివేరు పంచాయతీలో జరిగిన పిసా ఎన్నికలు ఏకగ్రీవంగా ఎంపీడీవో జ్యోతి తెలిపారు. పీసా కమిటీ ఎన్నికల వివరాలను ఎంపీడీవో జ్యోతి తెలుపుతూ మండలంలోని అలివేరు పంచాయతీ అనుబంధ గ్రామాల పిసా ఎన్నికలలో కార్యదర్శి, ఉపాధ్యక్షులను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. రేపల్లె, రేగులపాడు గ్రామాల పీసా కమిటీకి గురుగుంట్ల మహేష్ కరకాల నడిపి రాజును కార్యదర్శి ఉపాధ్యక్షులుగా ఎన్నుకోగా, నిమ్మలపాడు, లంక పాకల, పూసుగొంది. గ్రామాల పిసా కమిటీకి చింతల మహేష్, కెచ్చల మంగిరెడ్డిని, కార్యదర్శి ఉపాధ్యక్షులుగా, అలివేరు, రెడ్డి బొడ్డేరు, డోలు గండి, ఎర్రాయి గూడెం, చింతగొండ, గ్రామాల పెసా కమిటీకి గోగుల సురేష్, కెచ్చేల పోతిరెడ్డిలను కార్యదర్శి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జ్యోతి తెలిపారు.

## కోరం లేక వాయిదా పడ్డ బుట్టాయిగూడెం పీసా కమిటీ ఎన్నికలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



బుట్టాయిగూడెం పిసా కమిటీ ఎన్నికల నిర్వహణ కోరం లేకపోవడంతో వాయిదా పడినట్లు మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ విభాగం ఈఈ టి.లత తెలిపారు. బుట్టాయగూడెం సచివాలయం వద్ద మంగళవారం పిసా కమిటీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారి, మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిణి లత మాట్లాడుతూ పిసా కమిటీ ఎన్నికల నిర్వహణకు కావలసిన కోరం పూర్తి కాకపోవడంతో ఎన్నికలు వాయిదా పడినట్లు చెప్పారు. బుట్టాయగూడెం 3418 ఓటర్లు ఉండగా వీరిలో 109 ఎస్ టి ఓటర్లు ఉన్నారని తెలిపారు. గ్రామ సభ నిర్వహించడానికి 1/3 భాగంగా1140 హాజరు కావలసి ఉండగా, వీరిలో 50 శాతం గిరిజనులు ఉంటేనే వివరించారు. కానీ ఉన్న ఓటర్లలో మొత్తం 109 మంది మాత్రమే గిరిజనులు ఉండడంతో బుట్టాయిగూడెం పరిధిలో పీసా కమిటీ ఎన్నికల గ్రామసభకు కోరం పూర్తి అయ్యే అవకాశం లేదన్నారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని స్పెషల్ ఆఫీసర్ లత తెలిపారు. ఎంపీడీవో జ్యోతి, గ్రామ కార్యదర్శి దేవ ప్రియుడు, వీఆర్ఏ పోతురాజు, ఉప సర్పంచ్ కుందుల శ్రీనివాస్, వార్డు మెంబర్లు కరాటం సతీష్, వామిశెట్టి వెంకటేశ్వరరావు, గరికపాటి కవిత, సోర్న పుణ్య లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లాలో మూడు రోజుల అధికార పర్యటనలో భాగంగా విచ్చేసిన పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. కైలాష్ నాథన్ కు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్ లు స్వాగతం పలికారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి కొవ్వూరు చేరుకుని రాత్రి బస చెయ్యడం జరుగుతుందని అధికార యంత్రాంగం తెలియ చేశారు.జిల్లాకి చేరుకున్న పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాష్ నాథన్ కు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్ , ఎయిర్ పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వర్, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ సాదర స్వాగతం పలకడం జరిగింది. పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాష్ నాథన్ కొవ్వూరు లో రాత్రి బస చేసిన అనంతరం బుధవారం జనవరి 8 వ తేది ఉదయం యానంకు బయలుదేరి వెళ్ళడం జరుగుతుంది. 21వ యానం పీపుల్ కల్చర్ ఫెస్టివల్ 2025 వేడుకల్లో మరియు 23వ యానం ఫ్లవర్ షో 2025 ప్రదర్శన లో పాల్గొనీ, రాత్రి బస చేస్తారు.గురువారం 9 వ తేదీ యానం నుంచి బయలుదేరి ఉదయం 9.45 కి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి ఉదయం 10.15 కు బయలుదేరి హైదరాబాద్ వెళ్లడం జరుగుతుంది.9 వ తేదీ ఉదయం యానం నుంచి బయలుదేరి రాజమండ్రి విమానాశ్రయానికి ఉదయం 9.45 కు చేరుకుని హైదరాబాద్ వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.
పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ విమానాశ్రయం లో స్వాగతం పలికిన వారిలో ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్ , ఎయిర్ పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వర్ రావు, తహసిల్దార్ వి సుస్వాగతం, తదితరులు పాల్గొన్నారు.

## 42 వ డివిజన్ స్వామినగర్ రాకపోకలకు పక్కా వంతెన నిర్మించాలి
### సిపిఎం డిమాండ్
### నగర పాలక సంస్థ కమిషనర్ వారు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగర పాలక సంస్థ 42 వ డివిజన్ స్వామినగర్ పరిసర ప్రజల రాకపోకలకు పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేస్తోంది.ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ స్వామినగర్ ప్రాంతం 2015 లో కాకినాడ నగర పాలక సంస్థ లో విలీనమైందన్నారు. నగరానికి స్వామినగర ప్రాంతానికి తూరల వంతెన నిర్మించి చాలా కాలమైందన్నారు. గతంలో వంతెన ఐరన్ గ్రిల్ పాడైనప్పుడు ఇంద్రపాలెం మన ఊరు మన బాధ్యత సంస్థ వారు రిపేరు చేయించారని తెలిపారు. ప్రస్తుతం వంతెన రిపేర్ వల్ల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. స్వామినగర్ నుండి విద్యార్థులు కాకినాడ లో చదువుకుంటారని, స్వామినగర్ పరిసర ప్రాంతాలు కూడా ఇటీవల అభివృద్ధి చెందడం వల్ల వంతెన పై ట్రాఫిక్ పెరిగిందన్నారు. వంతెన రిపేర్ వల్ల ట్రాఫిక్ కి అంతరాయం జరుగుతుందని, ప్రమాదకరంగా కూడా ఉందన్నారు. అదేవిధంగా వంతెనకు ఇరువైపులా అపారిశుధ్యం తాండవిస్తుందన్నారు. గౌరవ నగర పాలక సంస్థ కమిషనర్ వారు స్పందించి యుద్ధప్రాతిపదికన స్వామినగర్ ప్రాంతానికి పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో పారిశుధ్యం మెరుగుపరచాలని వీరబాబు ఒక ప్రకటన లో కోరారు.

## పుంత రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు



ప్రజా భూమి కోటనందూరు

కోటనందూరు మండలం అల్లిపూడి ఏటి ఒడ్డు పుంత రోడ్డు నిర్మాణానికి సంబందించి భూసర్వే పనులు చేపట్టారు.ఎన్నికల ముందు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఎమ్మెల్యే యనమల దివ్య ఇచ్చిన హామీ మేరకు ఈ పనులు చేపట్టారు.తెలుగుదేశం నాయకులు అంకం రెడ్డి బుల్లి బాబు,రుత్తల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## తునిలో జర్నలిస్టులు క్యాండిల్ ర్యాలీ
### ముఖేష్ హంతకులను శిక్షించాలని డిమాండ్



ప్రజా భూమి తుని

నిజాన్ని నిర్భయంగా రాస్తే చంపేస్తారా.. అక్షరాన్ని హత్య చేస్తారా సిగ్గు సిగ్గు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ పై దాడులను, హత్యలను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో అరికట్టాలని జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కాకినాడ జిల్లా తునిలో జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్ట్ పసకడుగుల రాంబాబు ఆధ్వర్యంలో చతిస్గఢ్లో జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత క్రూరంగా అవయవాలను పెకిలించి హత్య చేసిన మాఫియా చర్యకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన చేసి ఆయన ఆత్మకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుపై జరుగుతున్న దాడులను ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీలు ఖండించాలని చట్టసభల్లో జర్నలిస్టుల హక్కులకు, రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘ నాయకులు, ప్రజా సంఘాలు తమ సంఘీభావాన్ని ప్రకటించాయి.

## ఉపాధి హామీ కూలీలకు వస్త్రాలు పంపిణీ



ప్రజాభూమి గండేపల్లి.

గంగినాస్ ఫ్రైడ్ బిల్డర్స్ వారిచే మండల కేంద్రమైన గండేపల్లి లో ఉపాధి కూలీలకు వస్త్రాలు పంపిణీ చేశారు. గండేపల్లి లో జాతీయ రహదారి ప్రక్కన గంగిన నారాయణరావు గారి వెంచర్ బృందావన గార్డెన్ లో వేయడం జరిగింది. ఉదయ భాస్కర్ భవానీ దంపతుల కుమార్తె సాయి భావన వివాహం సందర్భంగా ఈ వస్త్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మద్దిపట్ల రామకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఉదయ భాస్కర దంపతులు మాట్లాడుతూ గ్రామంలో నలుగురికి గృహములు నిర్మించి ఇవ్వాలని కూడా తమకల్పమని త్వరలో అది నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు.

## గేమ్ చేంజర్ నిర్మాత దిల్ రాజు పది లక్షల ఆర్థిక సహాయం
### దిల్ రాజు తరపున చెక్ అందజేసిన దిల్ రాజ్ మేనేజర్ ఉదయరాజు,
### జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో పాల్గొని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు నిర్మాత దిల్ రాజు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. సోమవారం కాకినాడ రాజేశ్వరి నగర్ అశోక్ నగర్ లో మృతులు అరవ మణికంఠ తోకాడ చరణ్ ఇళ్లకు దిల్ రాజు ఆదేశాల మేరకు ఆయన మేనేజర్ ఉదయరాజు, నిర్మాత సత్యనారాయణ రెడ్డి, జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ వెళ్లి చెరో 5 లక్షలు వంతున మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతి చెందిన మణికంఠ, చరణ్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ మీకు అండగా ఉంటుందని తెలియజేశారు

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం చేసిన ముదునూరి



ప్రజాభూమి శంఖవరం :

తన అనుకున్న వారు ఆపదలో ఉన్నరు అని తెలిస్తే నిస్వార్థంగా సాయం చేయాలనే సంకల్పంతో ముందుకెళుతున్నారు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన కోట్నాల మధు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడారు. మంగళవారం ముదునూరి పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దనే ఉంటున్న మధుకి ముదునూరి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. ముదునూరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేదలకు, కార్యకర్తలకు, నా అభిమానలకు ఎవరికి కష్టం వచ్చినా అండగా నిలుస్తానని, ట్రస్ట్ ద్వారా తన వంతు సాయం అందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాని, చంటి, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరరావు, శ్రీను, ఏసు, రాజేష్, గణేష్, పాల్గొన్నారు.

## సమాజంలో ఏదైనా మార్పును తీసుకు రాగలిగే కొద్ది వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి మొదటి స్థానం

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ పీ.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనవరి 5 నుంచి 8 జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ 17వ విద్యా వైజ్ఞానిక మహా సభ మూడవ రోజు మంగళవారం శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు, బొర్రా గోపి మూర్తిలతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ఉపాధ్యాయ విద్యా వేత్తలకు, మేధావులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 1974లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ వేడుకలు కాకినాడలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.





ఈ సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తుల్లో ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారని నేను గట్టిగా నమ్ముతాని అన్నారు. స్వయంగా నా తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నావారేనని తమ ఇంట్లో పెళ్లిళ్లు ఇతర శుభ కార్యక్రమాలు ఇంకేం జరిగినా టీచర్లకు ఆహ్వాన పత్రికలు అందించిన తర్వాతే మిగిలిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చిన్ననాటి నుంచి ఉపాధ్యాయుల సాధక బాధకాలు అన్ని స్వయంగా పరిశీలించానన్నారు. నోబెల్ పొజిషన్ లో ఉన్న ఉపాధ్యాయులంతా ప్రతిరోజు ఒక మంచి సానుకూల దృక్పథంతో ముందడుగు వేయడం ద్వారా మరింత మందిని ప్రభావితం చేయడంతో పాటు ఈ సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, ఎస్ఐఎఫ్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆత్రే ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జీడీపిక్కల ఫ్యాక్టరీ యజమాన్యం అర్ధాంతరంగా మూసివేయడంతో రోడ్డును పడ్డ కార్మికులను ఆదుకోవాలి

### 53 వ రోజు జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు ధర్నా.
### సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు దొంగల ఈశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

నవంబర్ 16 వ తేదీన ఏలేశ్వరం మండలం లోని చిన్నింపేట జీడిపిక్కల యాజమాన్యం అర్ధాంతరంగా మూసివేయడంతో రోడ్డునపడ్డ 406 మంది కార్మికులు గత 53 రోజులుగా అనేక విధాల ఆందోళన నిర్వహిస్తున్నారు. ఆందోళనలో భాగంగా మంగళవారం ఫ్యాక్టరీ ఎదుట 53 వ రోజు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గత 53 రోజులుగా కార్మికులు ఆకలితో అలమటిస్తూ అనేక విధాల ఆందోళనలు చేస్తున్న ప్రజాప్రతినిధులకు, యాజమాన్యానికి చీమకుట్టినట్టైనా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మిక సమస్యలు పరిష్కరించ లేమని పాత మాటే చెబుతూ కాలయాపన చేశారన్నారు. ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించే వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అని శెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ధర్మాజీ, బి ఆది, ఎం కాంతారావు రామదుర్గ, జయలక్ష్మి, అన్నపూర్ణ, శివలక్ష్మి, పాపారత్నం, చంటి, వరలక్ష్మి ఉన్నారు.



## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ 10న పిఠాపురం పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం రాష్ట్ర ఉపయోగ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటన చేస్తున్నారు వాళ్ళ అభివృద్ధి కార్యక్రమాల్లో శంకుస్థాపనలు చేయడానికి నిర్ణయించుకున్నారు. నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీ, డ్వామా, పశుసంవర్ధక శాఖ అధికారులు, జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. పిఠాపురం, గొల్లప్రోలు మండలాలోని మల్లం గ్రామంలోని గోకులం, విరవాడ, చేబ్రోలులో జిల్లా



ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల మైదానాలు, పిఠాపురం మున్సిపాలిటీలో ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల, పిఠాపురం పురపాలక ఉన్నత పాఠశాల, మైదానం, కుమారపురం గోకులాలు, గొల్లప్రోలు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న మండలం రెవెన్యూ అధికారి కార్యాలయం, యుపీహెచ్సీ భవనం, పొంపుహౌసులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాటిపర్తి గ్రామంలో జరుగుతున్న మంచినీటి పైపు పనులను పరిశీలించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జేడ్పీ సీఈవో వీవీవీఎస్. లక్ష్మణరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాష్ రావు, పిఠాపురం మున్సిపాలిటీ కమిషనర్ కనకారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మట్టి రోడ్ల కు సీసీ సొబగులు: పర్వత సురేష్

ప్రజాభూమి శంఖవరం :

గ్రామాల్లో సరైన రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే పల్లెల్లోని మట్టి రోడ్ల రూపురేఖలు మారుతున్నాయని, మట్టి దారులను సీసీ రహదారులుగా మార్చేందుకు నిధులు మంజూరు అవుతున్నాయని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. సురేష్ మాట్లాడుతూ శంఖవరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మంజూరైన నిధులతో ఏడు చోట్ల సుమారు 23 లక్షలతో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. మార్కెట్, స్మశానం వద్ద సీసీ రోడ్లు వేయడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రోడ్లు గోతులతో ప్రయాణానికి వీలు లేకుండా పోయిందని, టిడిపి ప్రభుత్వం రోడ్లపై దృష్టి సారించిందని, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషితో గ్రామంలో మరిన్ని రోడ్లకు త్వరలో పనులు చేపడతామని సురేష్ అన్నారు.





## ప్రశ్నిస్తే దాడులకు తెగబడతారా?మురళీకృష్ణంరాజు

ప్రజాభూమి శంఖవరం:

ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నిస్తే టిడిపి శ్రేణులు దాడులకు పాల్పడుతున్నారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైకాపా నేత, ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో గ్రామ సభలో ప్రభుత్వం తీరుపై ఎంపీటీసీ అమరాది కాశీ ప్రశ్నిస్తే టిడిపి వర్గీయులు దాడి చేయడం దారుణమని అన్నారు. దాడిలో గాయపడిన కాశీ ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి ఆసుపత్రికి వెళ్లి కాశీని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వారు చేస్తున్న అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారని, అధికారం శాశ్వతం కాదని, ఇది మంచి సంప్రదాయం కాదన్నారు. దాడి ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని ముదునూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెహరా రాజేశ్వరి, బంకు శ్రీను, రామిశెట్టి బుల్లి రామకృష్ణ, జువ్వల దొరబాబు పాల్గొన్నారు.



## ఎస్ ఎం సి పాఠశాల కమిటీ సమావేశంలో చర్చించబడిన ముఖ్యమైన అంశాలు కీలక నిర్ణయాలు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ యూనియన్ ప్రభుత్వ కళాశాల క్రిందటి రోజు ఎస్ఎంఎస్ సభ్యుల శిక్షణా కార్యక్రమంపై సభ్యుల అభిప్రాయాలు చర్చించడమైనది.కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ఆర్బీఎస్ జూనియర్ ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు అన్నవరపు నగేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మౌలిక విషయంలోనే పిల్ల యొక్క క్రమశిక్షణలోని క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి క్రమశిక్షణ బాధ్యతలు ఉండాలి అని చూపించారు విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్తు చూపించాలని అన్నారు. స్కూల్ హెచ్ఎం మాట్లాడుతూ సదుపాయాలు కల్పించాలని ఇటువంటి పాఠశాలలోని మౌలిక వసతులు సమర్థవంతంగా ఉపయోగించుకోవడం పై సభ్యులు సూచనలు అందించడమైనది.

పాఠశాల మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకుల సమస్యలపై ప్రధానోపాధ్యాయులు నివేదిక ఇచ్చారు. ఆయాలు రోజుకు 4 సార్లు ఫినాయిల్ ఉపయోగించి మరుగు దొడ్లు కడగాలని సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లు వాడకం నీరు బయటకు పోయే మార్గం లేక నీరు నిలవ వుండిపోయి ఆవరణంలో మురుగునీరు నిలవ వుండి విద్యార్థులకు అంటురోగాలు వచ్చే పరిస్థితి వుంది కావున తక్షణమే పురపాలక సంఘం కమిషనర్ వారికి తెలియచేసి తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయించడమైనదువద్యార్థుల క్రమశిక్షణ మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను కోరారు.తెనాలికి చెందిన దివ్వెలవెంకయ్య గారు స్కూల్ బెల్ దానం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేయబడింది. శ్రీమతి %ఖీ×% నిర్మల గారు మాజీ ప్రధానోపాధ్యాయులువిద్యార్థినులకు పరికరానికి ఆర్థిక సహాయం చేసారు. వారిని అభినందించారు.ఆర్ఓ ప్లాంట్ మరియు వాటర్ కూలర్ రిపేరు చేయించేందుకు ప్రధానోపాధ్యాయులను కోరడమైనది ఈలోపుతాత్కాలికంగా తాగునీరు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.కొబ్బరి చెట్ల ఫలసాయం పాఠశాల యాజమాన్య కమిటీ ద్వారా నిర్వహించవలసిందిగా సూచించడమైనది.గత విద్యాసంవత్సరంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేసిన అడ్వాన్స్ ఖర్చులను కమిటీ ఆమోదించింది.పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి రాయుడు శ్రీనుబాబు 15వ వార్డు కౌన్సిలర్ వారు సంసిద్ధత వ్యక్తీకరించారు. వారికి కమిటీ అంగీకారం, తెలుపుతూ అభినందించింది. అనంతరం జాతీయ పోటీలకు స్క్వాష్ లో ఎంపిక కాబడిన 9 మంది విద్యార్థులను %వాఁజ% కమిటీ అభినందించింది.

## సనాతన ధర్మ సంరక్షణ కోసం కదిలి తరలివచ్చిన వారికి కృతజ్ఞతలు.
## కాజులూరు సంఘ ప్రముఖ్ సలాది

ప్రజాభూమి, రామచంద్రపురం.



అశేష జనవాహిని, సనాతన ధర్మ సంరక్షిణి, హైందవ శంఖారావం విజయ వాడ, భారీ బహిరంగ సభ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన హిందూ బంధువులకు విశ్వహిందూ పరిషత్ కాజులూరు సంఘం మండల ప్రముఖ్ సలాది వీరబాబు కృతజ్ఞతలు చేశారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ ఎనిమిది గ్రామాల హిందూ భక్తులకు, పెద్దలు కే.వి.రామారావు, శేషు, దూడల చంద్రశేఖర్ కాజులూరు గ్రామ పెద్దలకు, శీలం శ్రీరాములు , మాసాబత్తుల శ్రీరామ్ మూర్తి, బండారు సత్యనారాయణ, బాబీ మాస్టారు, చోడిశెట్టి శ్రీను , బాలరాజు, రేకాడి లక్ష్మణ్, ఆకుల సత్తిబాబు, వాసంశెట్టి.రామకృష్ణ రామకృష్ణ(తిప్పరాజు పాలెం)నర్ల సూర్య నారాయణ, కోటిపల్లి సూర్యనారాయణ, పెద్దిరెడ్డి వీరభద్రం , పుణ్యమంతుల శివాజీ , సలాది నానాజీ , అందరికీ పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసారు.

## కుమారదేవరం రిచ్ ను సందర్శించిన జెసి చిన్న రాముడు

ప్రజాభూమి, ప్రతినిధి రాజమహేంద్రవరం



విశాఖపట్నం జిల్లాకు చెంది హౌసింగ్ నిర్మాణ కార్యక్రమం కు ఇసుక సరఫరా చేసేందుకు కుమారదేవరం రిచ్ ను కేటాయించడం జరిగిందనీ, క్షేత్ర స్థాయిలో సరఫరా విధానం పరిశీలించినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.ఇసుక రవాణా వ్యవస్థ మరింత మెరుగ్గా నిర్వహించాలని బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకు జెసి సూచించారు.త్వరలో మరో 16 ఒపెన్ రిచెస్ ద్వారా 77 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు.జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా మైన్స్ అండ్ జువలిజికల్ అధికారి డి .ఫణి భూషణ్ రెడ్డి, కొవ్వూరు తహసిల్దార్ దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ బాదితునికి ఆర్థిక సహాయం!

ప్రజాభూమి , రామచంద్రపురం.



ఎలక్ట్రికల్ పోల్ నుండి ప్రమాదవశాత్తు జారి పడిపోయిన బాధితునకు మంత్రి ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను మరో సారి చాటుకున్నారు. ఈ మేరకు మంగళవారం రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం బట్లపాలిక గ్రామానికి చెందిన కోరాటి లోవరాజు ఇటీవల కరెంటు పోల్ పై నుండి ప్రమాదవ సాత్తు జారిపడి ప్రమాదానికి గురి కావడం జరిగింది.దీంతో విషయం తెలిసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ బాధితుడికి వైద్య ఖర్చులు నిమిత్తం 25, వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అందజేశారు.ఈయన వెంట కూటమి శ్రేణులు, అభిమానులు, పలువురు ఉన్నారు.

## రామాలయం నిర్మాణానికి చెక్కు అందజేసిన మంత్రి సుభాష్!


ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం గొల్లపాలెం చీకట్ల వారిపేటలో నిర్మాణంలో ఉన్న రామాలయానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా బ్యాంకు చెక్కును అందజేశారు. ఈ మేరకు మంగళవారం రామచంద్ర పట్నంలో గొల్ల పాలానికి చెందిన పలువురు మంత్రి సుభాష్ ,ఆయనతండ్రి సత్యం చేతుల మీదుగా 5,లక్షల 44 వేల 854 రూపాయలు చెక్కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,ఆయన తండ్రి సత్యం చేతుల మీదుగా చైర్మన్ చందాల దుర్గారావు వైస్ చైర్మన్ కట్ట ప్రేమ్ కుమార్ గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగర శ్రీనుగ్రామ పెద్దలుచీకట్ల శ్రీనివాసు, టిడిపి క్లస్టర్ వనుం వీరబ్రహ్మం,క్లస్టర్ ఇంచార్జ్ అంగర కృష్ణ ,చీకట్ల శ్రీనివాసరావు, కట్టా శ్రీనివాసరావు, వనమాడి శ్రీను ,కోడి కృష్ణ ,పెంకె స్వామి, పంపన కృష్ణ,పితాని శ్రీనివాస్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి ...!
### ఐక్యమత్యంతో ముందుకు వెళదాం.
### పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి సుభాష్.

ప్రజా భూమి,రామచంద్రపురం.




త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన రామచంద్రపురం పట్టణ కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ సభ్యత్వాలు 55 వేలకు పైగా, పట్టణంలో 11 వేలకు పైగా నమోదు చేసుకుని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుంది అన్నారు. రామచంద్రపురం పట్టణంలో కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి, పార్టీ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని, కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. స్థానికంగా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తిస్తామని, ఎవరూ నిరాశ చెందనవసరం లేదన్నారు. పార్టీ సభ్యత్వాలు నమోదు లోనూ, నీటి సంఘాల ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిబద్ధత కలిగిన తెలుగుదేశం పార్టీలో అందరూ కుటుంబ సభ్యులవలే కలిసిమెలిసి ఉండాలని కోరారు. త్వరలోనే సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి , పార్టీని గ్రామ గ్రామాన మరింత బలోపేతం చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీకు కార్యకర్తలే బలమని, ఎల్లప్పుడూ కార్యకర్తల వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక భారంతో గుండె ఆగి- ఎ కుటుంబం బాద పడకూడదు ...!

**ఆరోగ్యమే మహాభాగ్యం పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం**
**రక్తహీనత లేని రామచంద్రపురం సాధనే లక్ష్యం**
**హార్ట్ స్ట్రోక్, క్యాన్సర్ మరణాలు తగ్గించడమే లక్ష్యం**
**డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కృషి**
**వచ్చే మార్చిలోగా కార్యాచరణ అమలు**
**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**

ప్రజాభూమి,రామచంద్రపురం.

సమాజం బాగుండాలంటే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం ఉండాలనే స్ఫూర్తితో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకునే దిశగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఒక ప్రక్క అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే మరో ప్రక్క సామాజిక సేవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఇప్పటికే వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు పట్ల తనకున్న ఔదార్యాన్ని చాటుకుంటూనే తన వ్యక్తిగత నిధులను సైతం హెచ్చిస్తూ.. ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆర్థిక సహాయం చేస్తూ, ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితంలో ఆనంద వెలుగులు నింపుతున్నారు. అదే కోవలో రామచంద్రపురం నియోజక వర్గం ప్రజలు ఆరోగ్యవంతులై, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనే మహోన్నత లక్ష్యంతో 'ఆరోగ్యమే మహాభాగ్యం పైలట్ ప్రాజెక్టు' కు




శ్రీకారం చుట్టారు. ఆ వివరాలను మంగళ వారం మంత్రి సుభాష్ మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో హెల్దీ హార్ట్ మిషన్ ద్వారా హార్ట్ ఎటాక్ లు నియంత్రించేందుకు కార్యచరణ రూపొందించామని, ఈ బృహత్తర కార్యక్రమా నికి, ప్రముఖ వైద్యులు కోట. సతీష్‌తో పాటు, సిఎస్ ఆర్ నిధులను ఇచ్చేందుకు ఒక ప్రైవేటు కంపెనీ సహకారం తీసుకుంటున్నా మన్నారు. ముందుగా నియోజకవర్గంలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి, ఆరోగ్యం పట్ల వారిలో చైతన్యం, అవగాహన కల్పిస్తామన్నారు. నేటి ఆధునిక జీవనశైలి, మానసిక ఆందోళన,ఒత్తిడి, మద్యం, ధూమపానం తదితర అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామ న్నారు. ఎక్కువగా పురుషులు హృదయ సంబంధ వ్యాధుల తోనూ, మహిళలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని, ఈ వ్యాధులను గుర్తించే దుకు అవసరమైన స్క్రీనింగ్ టెస్ట్ లు అతి తక్కువ నామ మాత్రపు రుసుముతో నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వ్యక్తిగత నిధులను కూడా కేటాయి స్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. రామచంద్రపురం లో రక్తనిధి, అనాథ ఆశ్రయాలు ఏర్పాటుచేసి ఆదుకుంటా మన్నారు. ప్రముఖ వైద్యులు కోట సతీష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు మేలు చేయాలని సదుద్దేశంతో మంత్రి సుభాష్ హెల్దీ హార్ట్ మిషన్ కు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారైనా బిపి, షుగర్, కొలెస్ట్రాల్, 2డి ఎకో, టిఎంటి, క్రియాటినిన్ వంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తొలుత వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం, వ్యాధిని గుర్తించడం, వైద్యం అందేలా చేయడం, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి 90 నిమిషాల్లో వైద్యం అందేలా చూస్తే మరణాల రేటును తగ్గించవచ్చునని అన్నారు. నూటికి 20% మందికే ఆధునిక వైద్యం అందుతుందని, మిగిలిన 80 శాతం ప్రజలకు వైద్య సహాయం అందించడమే మా కర్తవ్యం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే ఆకాంక్షతో ప్రజలకు మేలు చేయాలనే తపనతో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తీసుకున్న నిర్ణయాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిరంతర కృషి అభ్యాసం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యం

**ఎమ్ ఈ వో లు నిరంతర పర్యవేక్షణా బాధ్యత వహించాలి**
**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం లో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర వహించాల్సి ఉంటుందని కలెక్టరు పి ప్రశాంతి ఒక సందేశం ఇవ్వడం జరిగిందనీ జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు తెలియ చేశారు. నిరంతర అభ్యాస్య ద్వారా మాత్రమే మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యం అన్నారు. మంగళవారం స్థానిక పిడింగొయ్యి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ఆవరణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తో వార్షిక పరీక్షల నిర్వహణా పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సబ్జెక్టు ఉపాధ్యాయులు రివిజన్ టెస్ట్ నందు మీ సహాయ సహకారములతో ఈ కార్యక్రమమును విజయవంతం చేసి, తద్వారా జిల్లా యొక్క ఉత్తీర్ణతా శాతం పెరుగుదలకు కృషి చేయవలెనని ఆశిస్తున్నట్లుపేర్కొన్నారు. 10 వ తరగతి తో పాటుగా మిగిలిన తరగతుల వార్షిక పరీక్షల నిర్వహణా,





విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పునాది గట్టిగా ఉంటేనే ఎన్ని అంతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టడం సాధ్యం అవుతుందని తెలిపారు. అదే విధంగా ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాల లో బోధన పద్ధతులు భవిష్యత్తుకు పునాది అన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి శిక్షణ ప్రణాళిక, సామాగ్రి ఇవ్వడం జరిగిందనీ , ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య సంచాలకులు తదుపరి ఉత్తర్వుల మేరకు పై కార్యక్రమమునందు తగు మార్పులు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో ఉప విద్యాశాఖాధికారులు పాత్ర కీలకం అని డి వి ఈ వో వాసుదేవరావు పేర్కొన్నారు. వారి, వారి డివిజన్ల యందు ప్రత్యక్షముగా టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష పాఠశాలలను బోధన తీరును పర్యవేక్షించాలన్నారు. ఇద్దరు మండల విద్యాశాఖాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలలో తప్పనిసరిగా జరుగునట్లు తగు పర్యవేక్షణ చేయలన్నారుసమాధాన పత్రములను, తదుపరి ఉపాధ్యాయులే తప్పనిసరిగా మూల్యాంకనం చేసి విద్యార్థుల స్థాయిని బట్టి వారికి తగు సూచనలు, సహకారం అందించి. పేపర్లలోని తప్పులు సరిచేసి, రివిజన్ చేయించవలసి ఉంటుందన్నారు.. ఇందుకు సంబంధించి మెటీరియల్ మీకు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించి పీరియడ్ నిర్వహణా, విద్యార్థుల ప్రతిభ , అదనపు తరగతులు, 10 వ తరగతి విద్యార్థుల కోసం ఆదివారం ప్రత్యేక తరగతులు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ లు శిక్షణా అందించి, సందేహాలను నివృత్తి చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటి డి ఈ వో లు, ఎమ్ వి ఈ వో లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాలపాడులో ఆహ్లాద వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు!

**7 నుండి 18 వరకూ జరగనున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు.**
**విజేతలకు టోర్నమెంట్ కైఫ్ అందజేస్తాం.**

ప్రజాభూమి రామచంద్రపురం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం మాలపాడు గ్రామంలో మంగళవారం ఆహ్లాదకరమైన వాతావరణం లో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు.ఈనెల 7 వ తేది నుండి 18 వ తేదివరకూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మాలపాడు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గత 30 సంవత్సరాల నుండి నిరాటంకంగా ఇక్కడ అంబేద్కర్ మెమోరియల్ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు . ఈ మ్యాచ్ ద్వారా ప్రతిరోజు 8 టీమ్స్ నిర్వహిస్తున్నామని దాదాపు జరిగే



మ్యాచ్ ద్వారా విన్నర్గా నిలిచిన విజేతలకు, నున్న హేమ సుందర్ మణికంఠ జ్ఞాపకార్థంతో వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా విజేతలకు విన్నర్ కప్, బోడపాటి బాబురావు జ్ఞాపకార్థం, మనమల్లు గెద్దం శివ అండ్ జనపల్లి చరణ్ రన్నర్స్ కప్ అందజేయడం జరుగుతుందని తెలిపారు .మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ,హితేష్ స్పోర్ట్స్ వారు అందజేస్తున్నట్లు,బెస్ట్ బ్యాట్ మాన్. బెస్ట్ బౌలర్. మ్యాచ్ ఆఫ్ ది సిరీస్. మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ ఫైనల్ (4కప్స్) అయినవిల్లి ప్రసాద్ జ్ఞాపకార్థం వైయస్సార్ నగర్ జై భీమ్ టీమ్ చేతుల మీదుగా అందజేస్తున్నట్లు అలాగే సెమీస్ లో ఓడిన జట్టుకు సెమీస్ రన్నర్స్ (2కప్స్) మేడిశెట్టి శ్రీనివాస్ రావు ఆందజేస్తున్నట్లు అదేవిధంగా ఫైనల్ టీమ్స్ కి స్పోర్ట్స్ సర్టిఫికెట్లు "మనభద్యత ఫౌండేషన్"ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బత్తుల.ప్రవీణ్ కుమార్ అందజేస్తున్నట్లు కమిటీ సభ్యులు ఈసందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నున్న అనిల్ కుమార్ అంబటి సూరిబాబు , మేనేజ్ మెంట్ టీమ్ ఎం.దుర్గా గణేష్,ఎన్. దుర్గా ప్రసాద్,పి.తనూజ్ ,ఎం. చైతన్య,డి. చందనభిషేక్, జె.. చరణ్, కె.సిద్ధార్థ, బి. సంతోష్ కుమార్ జై భీమ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## హాసన్ బాధలో ఘనంగా శ్రీమహాలక్ష్మి అమ్మ వార్షికోత్సవ వేడుకలు!

ప్రజాభూమి ,రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాధ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 12వ వార్షికోత్సవం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నేత్రపర్వంగా ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస శర్మ బ్రహ్మత్వంలో తెల్లవారుజామున 5 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు సామూహికంగా స్వయంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసుకునేటట్లు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.కాకినాడ వాస్తవ్యులు పడవల పూర్ణ చంద్రమౌళి సూర్యకుమారి దంపతులచే మహాలక్ష్మీ శాంతి హోమం,శ్రీనివాస కళ్యాణం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధికంగా పాల్గొన్నారు అదేవిధంగా కాకినాడ వాస్తవ్యులు రుక్మిణి అమ్మవారికి పలు రకాల స్వీట్లతో సారే ను ఈ సందర్భంగా అందజేశారు ,ఇందులో



భాగంగా 300 చీరలు మహిళా భక్తులకు పసుపు కుంకుమలతో ప్రసాదంగా అందజేసారు. అనంతరం ఇక్కడకు హాజరైన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు .కాగా ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి పద్మరాజు,చేనేత శ్రామిక నాయకులు దొంతంశెట్టి సత్య ప్రకాష్,బట్ట శ్రీను,కాలెపు గంగాధరం,కమిటీ సభ్యులు గోరు సత్యనారాయణ,వీవీఎస్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,పిల్లి సూర్య ప్రకాష్,చింతపల్లి వీరభద్ర రావు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈరోజు కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆకలి అని అడిగిన వాళ్లకు లేదు అనకుండా



డొక్క సీతమ్మ గారు అన్నం పెట్టారు అని, డొక్కా సీతమ్మ గారిని మా నాయకులు పవన్ కళ్యాణ్ గారు ఆదర్శం గా తీసుకుని ఆకలి అన్నవారికీ అన్నం పెడుతున్నారని, అలాంటి ఆదర్శ నాయకుడిని మేము కూడా ఆదర్శంగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, తుమ్మల పనింద్ర, తుమ్మల మనోజ్, గంధం శ్రీనివాస్, మొగిలి గంగాధర్, సత్తి సోమరాజు,గాది అప్పన్న,గండికోట పాండు, గండికోట శ్రీను, మచ్చా చైతన్య, మణికంత, గణేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం పోస్టర్ విడుదల చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సమితమ్మ



ప్రజాభూమి, పులివెందుల

వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం పోస్టర్ ను మంగళవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జ్ సవితమ్మ తో టిడిపిమాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకుడు సారెడ్డి గంగాధర్ రెడ్డిలు ఆమె చేతుల మీదుగా లాంచనంగా విజయవాడలోని ఆమె కార్యాలయంలో ప్రారంభ చేయించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొడ్యూసర్ సారెడ్డి గంగాధర్ రెడ్డి, డైరెక్టర్ రఘు ఆధ్వర్యంలో చిత్రీ కరించిన ఈ లఘు చిత్రం ప్రతి ఒక్కరూ అబ్బా టీవీ హరిప్రసాద్, యూట్యూబ్ ఛానల్లో చూడాల న్నారు. ఈ లఘు చిత్రంలో అనంతపురం అబ్బా టీవీ హరిప్రసాద్ కూడా నటించడం జరిగిందన్నా రు.ఖాళీగా ఉన్న సమయాలలో మనసు ప్రశాంతత కోసం ఇలాంటి చిత్రాలు ఎంతో ఉపయోగపడతా యన్నారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి, గంగాధర్ రెడ్డి లు మాట్లాడుతూ వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిల్మ్ ఈనెల 15వ తేదీన మంత్రి సవితమ్మ జన్మదిన సందర్భంగా ఆమె చేతుల మీదుగా ఈ లఘు చిత్రాన్ని లాంఛనంగా పెనుగొండ లో ఆమె నివాసంలో ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం వెంకటరామిరెడ్డి, గంగాధర్ రెడ్డిలు ఆమెకు పూల మొక్కను అందజేశారు.

## పంచముఖి పరంధప కాయ : ఓకే కాండానికి ఐదు కాయలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యా లయం సమీపంలో పరందపకాయల వ్యాపారం చేసే వ్యక్తి కాయలలో విచిత్రంగా ఓకే కాండానికి 5 కాయలు కాయడంతో ఆకాయిని బండిపై ఉంచడం తో దారిన వెళ్లేవారు ఆ కాయని చూసి ఆశ్చర్య పోయారు. ఈ కాయ పంచముఖి ఐదు ముఖాలతో ఉందని ఇలాంటి కాయలు కొన్ని విచిత్రంగా జన్యు లోపంతో పుడతాయని వారంటున్నారు. దారిన వెళ్లేవారు అక్కడికి వచ్చి ఆ పరందపకాయను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు.

## పరిశుభ్రత పారిశుధ్యం స్వీయ సంరక్షణపట్లజాగ్రత్తవహించాలి

### కడప టిడిపి అధికార ప్రతినిధి డా.జీలాన్ భాషా



ప్రజా భూమి, కడప సిటీ :

మంగళవారం నాడు కడప టి డి పి అధికార ప్రతినిధి డాక్టర్ జిలాన్ భాషా కడప ప్రజలను ఉద్దేశించి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వేరువేరు వైరస్లు వస్తున్నాయని, వాటి వలన వైరల్ ఇన్ఫెక్షన్స్ విజృం భణ అవుతాయని, వాటి వల న లాక్ డౌనలు, ప్రజల జీవన, పరిస్థితుల గురించి చింతించా ల్సిన అవసరం లేదు. ప్రతి ఒ క్క కుటుంబం వారిపిల్లల ఆరో గ్య అలవాట్లు పట్లపట్ల జాగ్రత్త వహించడంతో పాటు వారికి ప రిశుభ్రతపై అవగాహన కల్పిం చాలి అన్నారు.దగ్గు, జ్వరము, జలుబు,ఆయాసం వంటి లక్ష ణాలు కనిపిస్తే వెంటనేమాస్కు ధరించి,చికిత్స నిమిత్తం దగ్గర్లో ఉన్న క్వాలిఫైడ్ డాక్టర్లకు చూ పించి సకాలంలో సరైన వైద్యం చేయించుకోవాలని ఆయన అన్నారు. పైన తెలిపిన లక్షణా లు ఉన్నటువంటి వ్యక్తులు త గు వైద్యగం చేయించుకుంటూ ఇంట్లో విరామంలో ఉండవలె ను,సమూహ ప్రదేశాలలో అన వసరంగా ఎక్కువగా ఉండరా దు.ప్రభుత్వ ఆదేశాలను తూ చ తప్పకుండా పాటించాలి. కడప నగరంలో పరిశుభ్రత పారిశు ధ్యం పై ఎం ఎల్ ఏ మాధవి రెడ్డి అనునిత్యం పరి శీలిస్తున్నారూ. పారిశుద్ధ్యం విషయంలో పట్టణములో ఎ క్కడైనా లోపం కనపడినట్లైతే వెంటనే సంబంధిత సచివాల యంసిబ్బందిని,మునిసిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు తెలియ పరిచి సమస్య పరిష్కారం అయ్యే విధిగా కృషి చేస్తున్నారు అని జిల్లా భాషా తెలియపరి చారు.

## ప్రాంగణ ఎంపికలలో ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన ప్రాంగణ ఎంపికలలో తొమ్మిది మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. బెంగళూరు కి చెందిన ప్రముఖ కంపెనీ పెంటగాన్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బి.టెక్ అన్ని బ్రాంచుల వారికీ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగాల కొరకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సి.ఎస్.ఈ నందు కే.కార్తీక్, కే.నమ్రత డైసీ, బి.మాధవి, ఈ.సి.ఈ నందు కృష్ణ, నవిత, పి.భార్గవి, డి.ప్రియార్తి, ఈ.ఈ.ఈ నందు ఏ.జయ నందు, జి.సుప్రియ, జి.రాజశేఖర్ మొత్తం తొమ్మిది మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు వివరించారు. ఎంపికైన వారికీ ఏడాదికి 3 నుండి 4 లక్షల వేతనము ఇవ్వబడుతుందని టి. పి. ఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకల్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు అభినందించారు.

## అమృత నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



అమృత నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల %ఒ% వయోవృద్ధుల సేవా ట్రస్ట్ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, ఖాజాముద్దీన్, కాశన్న కోరారు. మంగళవారం వారు ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగన్న కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగులకు ఇంటి స్థలాలు మదూర్ రోడ్డులోని 9వ, 10వ,11 వీధిలో ఇంటి స్థలాలు మంజూరు చేశారని, అమృత నగర్ రోడ్లు చాలా దారుణంగా ఉన్నాయని, కాలువలు డివైడ్ చేసి, రోడ్డు వెడల్పు చేసి, కొత్త రోడ్లు వేస్తే గాని అమృత నగర్ పరిస్థితి మెరుగుపడదని ఆవేదన వ్యక్తం చేశారు. అమృత నగర్ మదూర్ రోడ్డులోని దివ్యాంగులకు కేటాయించిన 9వ, 10వ,11 వీధిలో తొమ్మిదో సందు రోడ్డు గుంతలు, కంపచెట్లు పెరిగి, చూసుకోవడానికి వీలులేని విధంగా దివ్యాంగులు తమ స్థలాలు చూసుకోవడానికి కూడా వీలు లేకుండా ఉందని వాపోయారు. రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా దివ్యాంగుల స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల %ఒ% వయోవృద్ధుల సేవా ట్రస్ట్ రషీద్, యధార్థుడు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం నగిరిగుట్టలో ఉన్న నిరాశ్ర యుల వసతి గృహంలో వేంపల్లి మండలం ముత్తు కూరు గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఆయన మేనల్లుడు సిరిగిరెడ్డి సాయి తులసి రెడ్డి నిరాశ్ర యులకు అన్న దానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం మహా పుణ్య కార్యక్రమము అని, తమ మామ చంద్ర ఓబుల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమం చేపడుతూ వస్తున్నామని, అందులో భాగంగా నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, టైలర్ శివారెడ్డి, శశి మధను ,సోమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కట్టుకున్న భర్తే , కన్నతండ్రే కాలయముడైన వేళ: మద్యం మత్తులో ఘటన

ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)





తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి కాలయముడై కట్టుకున్న భార్యను, కన్నబిడ్డను కడతేర్చేలా చేసిం ది.ఈ దారుణ ఘటన కడప జిల్లాలో చోటుచేసు కుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పులివెందుల నియోజకవర్గం లోని తొండూరు మండలం టి తుమ్మలపల్లి గ్రామా నికి చెందిన తుమ్మల గంగాధర్ రెడ్డి కి భార్య, ఒక కుమార్తె,అతను పూర్తిగా మద్యానికి బానిసయ్యా డు. తాగిన మైకంలో గంగాధర్ రెడ్డి ఇంట్లో ఉన్న కొడవలి తో భార్య శ్రీలక్ష్మి (37)ని కుమార్తె గంగోత్రి లను కిరాతకంగా చంపాడు. గంగోత్రి(13) 8వ తరగతి చదువుతోంది.భార్య శ్రీలక్ష్మి అంగన్వాడీ సహాయకురాలుగా పనిచేస్తొ ఉన్నది.మంగళవారం ఉదయం వరకు విషయం బయటికి రాలేదు. అంగన్వాడీ కేంద్రానికి 9 గంటల వరకు శ్రీ లక్ష్మి రాకపోవడంతో అంగన్వాడి కార్యకర్త చరవాణి ద్వారా ప్రయత్నించారు. ఈ సమయంలో భర్త గంగాధర్ రెడ్డి ఫోన్ ఎత్తి నా భార్యను నేనే చంపేశా నంటూ సమాధానం ఇచ్చినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పులివెందుల రూరల్ సీఐ వెంకట రమణ దర్యాప్తు చేయడం జరిగింది. హంతకుడుని అదుపులోకి తీసుకొన్నారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.హంతకుడిని శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు,ఈ ఘటన తో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి, మద్యం మత్తు ఎన్నో కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తుంది. ఓ వైపు మద్యం తాగి వాహనాలు నడు పుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. మరోవైపు తాగిన మైకంలో విచక్షణ కోల్పోతున్నా రు.ఈ క్రమంలో సదరు వ్యక్తులు ప్రాణాలు తీసుకో వడానికి లేదా ప్రాణాలు తీయడానికి వెనుకాడటం లేదు. ఫలితంగా తమతో పాటు ఇతరుల జీవితాలను కడతేరుస్తున్నారు.

## అదానికి లబ్ధి చేకూర్చే స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలి - ఎంపీజే

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



పేదల రక్తాన్ని పీల్చే కొత్త స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇంచార్జ్ ఎండి.అయూబ్ ఖాన్ కోరారు. ఈ విషయమై మంగళవారం స్థానిక పవర్ హౌస్ రోడ్డు లోని విద్యుత్ కార్యాలయంలో ఏపిసిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణా రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ అదానికి లబ్ధి చేకూర్చే స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల రక్తాన్ని పీల్చే కొత్త స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో గుట్టు చప్పుడు కాకుండా కూటమి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలతో పాత మీటర్లు తీసేసి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, ప్రభుత్వం ద్వారా ఎలాంటి జీవో విడుదల చేయకుండానే ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ప్రీపెయిడ్ విధానం ద్వారా కరెంటు ముందస్తుగా రీఛార్జ్ చేసుకుంటేనే కరెంటు వచ్చే విధంగా పగలు ఒక రేటు రాత్రి ఒక రేటు సామాన్యుల నడ్డి విడిచే విధానాన్ని తీసుకురావడం చాలా దారుణమని వివరించారు. మీటర్ రీఛార్జి చేయని పక్షంలో అర్ధరాత్రి సమయాలలో కరెంటు పోతే ఆ రాత్రంతా అంధకారంలోనే ఉండాల్సి వస్తుందని, స్మార్ట్ మీట్లతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కావున సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని పాత మీటర్ల విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, కార్యదర్శి మహమ్మద్ రఫీ, సభ్యులు ముక్తార్, కింగ్ బాష, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని డ్రై బస్సులు నడిపిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ఫిట్నెస్ లేని డ్రై బస్సులు నడిపిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ అన్నారు. మంగళవారం ఈ విషయమై మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య విద్యా సంస్థకు చెందిన బస్సు ఆక్సిడెంట్ వల్ల కార్పెంటర్ తీవ్ర గాయాలపాలైన పరిస్థితి వుందని ఫిట్నెస్ లేని డ్రై బస్సులు నడిపిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నా శ్రీ చైతన్య విద్యా సమస్థల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యాలు ఫిట్నెస్ లేని డ్రైవర్లను, బస్సులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అన్నారు. విద్యార్థుల ప్రాణాలు గాలిలో పెట్టి బస్సులు నడుపుతున్నారు అన్నారు. ఆర్టీవో అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించకపోవడంతో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. చిన్నప్పటి స్కూల్స్ అయితే పెద్ద, పెద్ద చలనాలు విధిస్తూ బస్సులను సీజ్ చేస్తున్నారని, ఇటువంటి పెద్ద విద్యా సంస్థలకు మాత్రం ఎటువంటి చలనాలు, సీజ్ చేయడాలు వంటివి జరుగవన్నారు. తక్షణమే రోడ్డు ప్రమాదానికి గురి అయిన కార్పెంటర్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని కుటుంబానికి నష్టపరిహారం అందించాలని ప్రొద్దుటూరు శ్రీ చైతన్య విద్యా సంస్థల బస్సులను సీజ్ చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తమని అన్నారు. సమావేశంలో చిన్న,రమణయ్య లు పాల్గొన్నారు.

## జార్జ్ క్లబ్ ను రాజకీయాల్లోకి లాగడం సరికాదు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



జార్జ్ క్లబ్ ను రాజకీయాల్లోకి లాగడం సరికాదని జార్జ్ క్లబ్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, క్లబ్ మెంబర్ రిటైర్డ్ ఏఎస్ఐ శివశంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక జార్జ్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జార్జ్ క్లబ్ పై మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అసత్య ఆరోపణలు చేస్తూ, రాజకీయాలు చేయడం మానుకోవాలని కోరారు. ప్రొద్దుటూరు జార్జ్ కారొనేషన్ క్లబ్ కి దాదాపు 115 సంవత్సరాల చరిత్ర వుందని, రాజకీయ ప్రముఖులు, రిటైర్డ్ గవర్నమెంట్ ఉద్యోగులు ఈ క్లబ్ లో సభ్యులని తెలిపారు. ఇక్కడ జూదం నిర్వహణ కోసం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఎస్పీ అనుమతి కోరలేదని, ఈ విషయంలో తామే స్వయంగా క్లబ్ పూర్వ వైభవం కోసం ఎమ్మెల్యే ను కలిస్తే, ఆయన కేవలం ఎస్పీ అనుమతి ఇస్తేనే ఆడాలని తెలిపారే కానీ అధికార పార్టీ ఎమ్మెల్యే గా మద్దతు నిలవలేదని, ఆదివారం జూదం జరిగితే, సోమవారం ఎమ్మెల్యే ఎస్పీ అనుమతి లేని కారణంగా నిలిపి వేయాలని తెలిపారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గుర్తించాలన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అసాంఘిక కార్యక్ర మాలు ఏనాడూ ప్రోత్సహించరనే విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. జార్జ్ క్లబ్ నుంచి వచ్చే ఆదాయం నుండి ఛారిటీ కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. జార్జ్ క్లబ్ పైన రాజకీయాలు చేయాలని చూడటం మానుకోవాలని కోరారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గెలుపుకు కూడా జార్జ్ క్లబ్ సభ్యులు కృషి చేసినట్లు తెలిపారు. ఇకనైనా జార్జ్ క్లబ్ విషయంలో రాజకీయాలు చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో జార్జ్ క్లబ్ సభ్యులు హరిహర ప్రసాద్, అడ్వకేట్ శివ చంద్రారెడ్డి, రామకృష్ణ, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## నువ్వు,జొన్న పంటలు పరిశీలించిన వ్యవసాయ అధికారులు

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని పెనికలపాడు 2 రైతు సేవా కేంద్రంలో ఉన్న కొత్తపల్లె గ్రామంలో రభి లో సాగు చేసిన నువ్వు,జొన్న పంటలను వ్యవసాయ అధికారులు మంగళవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రభి లో సాగు చేసిన నువ్వు పంటను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు అందించినట్లు తెలిపారు.నువ్వు పంటలో పిల్లోడి ( వెర్రి ) వైరస్ తెగులు ఆశించింది అని ఈ లక్షణాలు కనిపించిన వాటిని వెంటనే పీకి వేసి ,ఏరి వేసి పక్కన పూడ్చి వేయాలి అని తెలిపారు.దీని నివారణకు ఇమిడాక్లోపిడు 0.3 గ్రాములు లేదా అస్టమా ప్రైడ్ 0.3 గ్రాములు అలాగే బూడిద తెగులు ఆశించింది అని దీని నివారణకు వెటబుల్ సల్ఫర్ అనే మందును 3 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని అన్నారు.రైతులు రభిలో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలి అని అన్నారు.ప్రతి రైతు సాగు చేసిన పంటలను పంట నమోదు చేసుకోవడం బాధ్యత తో భావించాలి అని తెలిపారు. పంట నమోదు కాకపోతే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ఏ పథకం వర్తించదు అని అన్నారు.పంట నమోదు తో రైతుకు చాలా ప్రయోజనాలు పొందవచ్చును అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వెంకట రామిరెడ్డి, ఆర్.ఆర్.మోహన్ రెడ్డి,బి.రమేష్ రెడ్డి,కె.జితేంద్ర రెడ్డి మరియు గ్రామ వి ఏ ఏ యమ్.పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

## గర్భవతులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి: వైద్య అధికారులు శ్రీకాంత్ నాగార్జున

ప్రజా భూమిముద్దనూరు




స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ వర్కర్ల సమావేశం జరిగింది. వైద్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంబంధిత వైద్యాధికారులు మాట్లాడుతూ గర్భవతులకు నూరు శాతం వ్యాధి నిరోధక టీకాలు వేయించేందుకు ఆశా వర్కర్లు తప్పనిసరిగా చర్యలు చేపట్టాలని వారు అన్నారు. అలాగే వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్య త పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీల నమోదు 100శాతం ఉండాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు ప్రతి గర్భిణీ స్త్రీకి ధనుర్వాత టీకాలు పూర్తి చేయాలని అన్నారు. అప్పుడే పుట్టిన. పిల్లలకు 0డోస్ పోలియో, బి సి జి టీకాలు పూర్తి చేయాలని తెలిపారు. ఏ ఒక్క బిడ్డను వదిలి పెట్టకుండా 6,10,14వారా లలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలని అన్నారు. 4 కీ సమాచారాన్ని పిల్లలతల్లి, తండ్రులకు తెలియ జెయాలని అన్నారు. ప్రభుత్వఆసుపత్రులకు కాన్పులకొరకు గర్భిణీ స్త్రీలను ప్రో త్సహించాలని ఏ యన్ యం, ఆశా కార్యకర్తలకు తెలిపారు. యన్ సి డి, సి డి సర్వే స్పీడ్ పెంచాలని వైద్యధికారులు తెలిపారు. ప్రతి సచివాలయం ఏ యన్ యం, యం యల్ హెచ్ పీ ఆశా కార్యకర్తలు కలిసి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. గర్భిణీ స్త్రీ ల నమోదు 100శాతం పూర్తి చేసినయెడల అన్ని ఇండికేటర్స్ 100శాతం పూర్తి అవు తాయని వైద్యాధి కారులు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్యవిస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆశా నోడల్ అధికారి శోభా కుమారి, హెల్త్ సూపర్ వైజర్ రామారావు, హెల్త్ అసిస్టెంట్ ఓబులేష్ వైద్య సిబ్బంది, యం యల్ హెచ్ పీ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిసి అండ్ పీఎం డి టి ఆక్ట్ మీద ప్రైమరీ హెల్త్ సెంటర్ బికేఎస్ నందు అవగాహన సదస్సు

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్





ప్రజాభూమి, అనంతపురం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ జి శ్రీనివాస్ సూచనల మేరకు పిసి అండ్ పిఎన్ డిటి యాక్ట్ మీద ఈరోజు ప్రైమరీ హెల్త్ సెంటర్, బుక్కరాయసముద్రం నందు ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలు మరియు స్థానికులకు ఈ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి శివప్రసాద్ యాదవ్ నిర్వహించారు. ఈ సదస్సులో ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మరియు సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సానిటరీ ఇన్స్పెక్టర్, ఆశా వర్కర్లు, కోర్టు సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల విద్యార్థి సంఘం కాలమానిని ఆవిష్కరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని రెవెన్యూ కార్యాల యంలో మంగళవారం ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి.ఎస్. యు) నూతన సంవత్సర కాలమానిని ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కేశవ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కేశవ మాట్లాడుతూ, విద్యార్థి సమస్యలపై విద్యార్థులు ఎదుర్కొంటున్న హాస్టల్ సమస్యలపై, హాస్టల్ బిల్లల సమస్యలపై, అవినీతి అధికారులపై, స్కూల్ యాజమాన్యాలు తప్పులను సరిదిద్దుకునే విధంగా ప్రగతి శీల విద్యార్థి సంఘం అనునిత్యం పోరాడుతుందని తెలిపారు. ప్రజలు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో సంవత్సరమంతా విద్యార్థుల కోసం మంచి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సురేష్, విద్యార్థి సంఘం నాయకులు నితిన్ కుమార్, వరుణ్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

### ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డిమాండ్.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలో చోళ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై వెంటనే స్పీడ్ బ్రేకర్లు వేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి, మండల కార్యదర్శి నందీష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇప్పటికే పాఠశాల ముందు భాగంలో ఉన్న జాతీయ రహదారిపై పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత జాతీయ రహదారి అధికారులు దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి తోడు సోమవారం సాయంత్రం పాఠశాల వదిలిన సమయంలో చోళ సముద్రం గ్రామానికి చెందిన లోకేష్ అనే విద్యార్థికి ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డారన్నారు. విద్యార్థులు చనిపోతే గాని అధికారుల్లో చలనం రాదా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జాతీయ రహదారిపై పాఠశాలకు సమీపంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోతే నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నితిన్, లోకేష్, అశ్వర్థ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గది మరమ్మతులు చేయిస్తాం.

### పదవ తరగతి పరీక్షలలోగా పనులు పూర్తి.

### లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన సమీపంలోని ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న ఓ గదికి తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తానని లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు వివిసి గిరి తో పాటు ఉపాధ్యాయులు శిథిలావస్థలో ఉన్న గది కి అవసరమైన మరమ్మతులు చేయించాలని రమానందన్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంగళవారం ఆయన పాఠశాలను సందర్శించి అవసరమైన మరమ్మతులు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రమానందన్ మాట్లాడుతూ, మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల లోపు గదికి మరమ్మతులు చేయిస్తానన్నారు. గది మరమ్మతులకు దాదాపు 1.25 లక్షలు ఖర్చవుతుందని రమానందన్ ఉపాధ్యాయులకు తెలిపారు కరణం రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గదికి మరమ్మతులు చేయిస్తానన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కూడా కల్పిస్తామని వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ వారికి హామీ ఇచ్చారు. ఓరియంటల్ పాఠశాలకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తానన్నారు. లేపాక్షి రాంప్రసాద్ తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఎస్ విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



మాజీ మున్సిపల్ చైర్మన్, బ్రాహ్మణ సంఘం నేత బి.ఎస్ విద్యాసాగర్ జన్మదిన వేడుకలు మంగళవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపడానికి వివిధ పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, బిఎస్ విద్యాసాగర్ చైర్మన్ గా ఉన్నప్పటి నుంచి ఇప్పటి దాకా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు పల్లెల నుంచి చదువు కోసం వచ్చే వారికి వారి సొంత బస్సులలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇచ్చి విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో దోహదపడ్డారన్నారు. అంతేకాకుండా బడుగు, బలహీన వర్గాలకు, దేవాలయాల నిర్మాణాలకు తనవంతు సహాయ సహకారాలు అందించడంలో ముందజలో ఉన్నారన్నారు. అదేవిధంగా రక్తదానం చేయడంలో అందరికి అవగాహన కల్పిస్తూ తాను కూడా అనేక సార్లు రక్తదానం చేసి రక్తదాతగా పేరుపొందారున్నారు. అదే విధంగా అయన అభిమానులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయన అభిమానులు, నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ లోని రక్తనిధి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని, సిడి ప్రభుత్వ ఆసుపత్రిని, క్యాన్సర్ ఆసుపత్రిని, తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం





అనంతపురం నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని, ప్రభుత్వ హెూమియో వైద్యశాలను, సిడి ప్రభుత్వ ఆసుపత్రిని, క్యాన్సర్ ఆసుపత్రిని జిజిహెచ్ లోని రక్తనిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని తనిఖీ చేసి, రోజుకు ఎంతమంది రెడ్ క్రాస్ నుంచి రక్తం తీసుకు వెళుతున్నారు, నిన్న ఎంత మంది రక్తం తీసుకువెళ్లారు, ఇక్కడ మౌలిక సదుపాయాలు, టెక్నికల్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, తదితర పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. తగినంత రక్తనిధి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వ హెూమియో వైద్యశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. హెూమియో వైద్యశాలకు మందులు సరఫరా అవుతున్నాయా అంటూ ఆరా తీశారు. ఇక్కడ వైద్య సేవలు బాగా అందిస్తున్నారా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల భవనాల స్థితిగతులను పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదనంతరం సిడి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి గదిని పరిశీలించి సదుపాయాలను, వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఇక్కడ రోజుకు 300 నుంచి 400 మంది రోగులు వస్తుండగా, అవసరమైతే మరింత మంది డాక్టర్లను నియమిస్తామన్నారు. ఆ తర్వాత నగరంలో శారద నగర్ లో ఉన్న క్యాన్సర్ యూనిట్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ రోగులకు వైద్య సేవలు, సదుపాయాల కల్పన గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్)లోని రక్త నిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఖైదీల వార్డు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రక్త నిధి కేంద్రంలో ఇప్పుడు ఏ విధమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉంది, ఇంకా ఏ విధమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం అవుతుంది, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని, వాటి ఏర్పాటుకు అవసరమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డా.హేమలత, ఆర్ఎంవో డా.పద్మజ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, ఎంఎస్ఐడిసి అధికారులు, పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులలో ఎఫ్.పి. పి.సి.ఏ. చార్జీల మోత..!!

- -ఒకేసారి మూడు అదనపు భారాలు
- -బిల్లులు చూసి హడలెత్తిపోతున్న వినియోగదారులు
- -వినియోగించిన విద్యుత్ కు... బిల్లుకు మధ్య భారీ తేడా
- -సామాన్య ప్రజానీకం విలవిల

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యుత్ చార్జీల భారం మోయలేక జనం అల్లాడిపోతున్నారు. గత ప్రభుత్వం తప్పిదం అంటూ కూటమి సర్కార్ తప్పించుకునే పనిలో పడగా, ఈ భారమంతా కూటమి ప్రభుత్వానిదేనంటూ వైసీపీ తీవ్ర విమర్శలు చేసుకుంటూ జనాల నెత్తిన భారాలు మోపి ఇరు పార్టీలు వికటాట్టహాసం చేస్తున్న పరిస్థితి నెలకొంది. వినియోగదారులు వినియోగించిన విద్యుత్ కు వస్తున్న కరెంట్ బిల్లులకు ఏమాత్రం సంబంధం లేకుండా ఉంది. బిల్లులను చూసి జనాలు లబోదిబోమంటున్న పరిస్థితి ఏర్పడింది.

హిందూపురం పట్టణంలోని ధర్మపురంలో నివాసముంటున్న కృష్ణమూర్తి డిసెంబర్ నెలలో వినియోగించిన విద్యుత్ కు జనవరి నెలలో విద్యుత్ శాఖ బిల్లు ఇచ్చారు. ఇందులో విద్యుత్ వినియోగించినందుకు రూ. 741 బిల్లు ఉండగా రూ. 414 అదనపు చార్జీలను చేర్చి మొత్తం రూ. 1155 ఇచ్చారు. పట్టణంలో నివాసముంటున్న బాబా ఫక్రుద్దీన్ వినియోగించిన విద్యుత్ కు రూ. 246 బిల్లు వస్తే అదనపు చార్జీలు రూ. 447 కలిపి మొత్తం రూ. 693 బిల్లు వచ్చింది. ఇలా వీరిద్దరికే కాదు ప్రతి ఒక్కరికి బిల్లులో సగానికి పైగా అదనపు చార్జీల భారాన్ని జనం నెత్తిన రుద్దిన దుస్థితి కనిపిస్తున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 13 లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడంతల విద్యుత్ కనెక్షన్లు సామాన్య ప్రజానీకానికి సంబంధించినవే. డిసెంబర్ నెలలో ఎఫ్.పి.పి సి.ఎ ( ఫ్యూయల్ అండ్ పవర్ పర్చస్ కాస్ట్ అడ్జస్ట్మెంట్) చార్జీలు రెండు ఉండగా జనవరి నెలలో ఎఫ్. బి.పి.సి.ఏ ల భారాలు మూడుకు చేరాయి. దీంతో బిల్లుల మోత మోగుతున్న పరిస్థితి నెలకుంది. 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన విద్యుత్ పంపిణీలు అదనపు ఖర్చుల పేరుతో జనాలపై విద్యుత్ బిల్లుల బాదుడు తారస్థాయికి చేరింది. విద్యుత్ బిల్లులో సగం అదనపు చార్జీల భారమే ఉంటోంది. గత వైసిపి పాలనలో ఏడుసార్లు అదనపు చార్జీల భారం వడ్డించగా, కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనూ రెండు అదనపు చార్జీల భారం మోపింది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల పెంచబోమంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వరుస విద్యుత్ చార్జీల వడ్డన సాగిస్తోంది. ప్రస్తుతం శీతాకాలం కావడంతో విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. చలి విపరీతంగా ఉండడంతో ఫ్యాన్ కూడా వేసుకోలేని పరిస్థితి ఉంది. ఇక ఏసీ, ఎయిర్ కూలర్ ఊసే లేకుండా పోయింది. అయితే కరెంట్ బిల్లులు ఏమాత్రం తగ్గలేదు. ఇందుకు ఎఫ్.పి.పి.సి.ఏ భారాలే ప్రధాన కారణం. ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు గొప్పలు చెబుతున్న కూటమి ప్రభుత్వం, మరోపక్క భారాలను మాత్రం విపరీతంగా మోపుతుందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన ఆరు నెలలోనే రెండు ఎఫ్.పి.పి.సి.ఏ విద్యుత్ భారాలను జనాలపై మోపిందని వాపోతున్నారు. వంటనూనె నుంచి పప్పుల నుంచి ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీనికి తోడు కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీల పేరుతో మరింత దారుణంగా ఇబ్బంది పెడుతోందన్న విమర్శలు ఉన్నాయి. కరెంట్ బిల్లులో ఫిక్స్ డ్,కస్టమర్, ఈడి, సర్ చార్జీలు, ఎఫ్ పి పి సి ఏ చార్జీల మోత మోగిపోతుంది. విద్యుత్ చార్జీల పేరుతో ప్రభుత్వం జనాలను పీల్చి పిప్పి చేస్తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంక్షేమ పథకాల పేరుతో ఇచ్చినట్లే ఇచ్చి ఇతర రూపాల్లో గుంజుకుంటుందన్న చర్చ ప్రజల్లో నెలకొంది. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఇకనుంచి అదనపు చార్జీల భారాన్ని ఏ నెలకు ఆ నెలలోనే వసూలు చేయాలన్న ఆలోచనలు సైతం విద్యుత్ శాఖ, ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా ప్రభుత్వ తీరు కారణంగా విద్యుత్ వినియోగదారులు విలవిలాడి పోతున్నారు.

## తపాలా నియమకాల్లో అక్రమాలు!

- -న్యాయం చేయాలంటూ బాధితురాలు వినతి
- -పరిశీలన చేసి న్యాయం చేస్తామన్న తపాలా ఎస్.పి.

ప్రజాభూమి, హిందూపురంటౌన్



తపాలా శాఖ 2013లో చేపట్టిన నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు సర్వత్రా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అప్పట్లో జిడిఎస్ ఎంపి / ఎండి భర్తీలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. న్యాయం చేయాలంటూ నాటి నుంచి నేటి వరకు ఓ బాధితురాలు తపాలా శాఖ అధికారులకు వినతులను అందిస్తోంది. తాజాగా మంగళవారం సైతం బాధితురాలు సి. నిర్మల తపాలా శాఖ ఎస్.పి. విజయ్ కుమార్ ను కలిసి తనకు న్యాయం చేయాలని వినతిని అందించింది. ఈ విషయంపై బాధితురాలు మాట్లాడుతూ, 2008 నుంచి 2019 వరకు తపాలా శాఖలో తాను అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నానని తెలిపింది. 2013-14 లో జిడిఎస్ ఎంపి/ ఎండి నియామకాలు జరిగాయి. ఈ నియామకాలు పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా చేపట్టారు. ఆ సమయంలో ఓబీసీకి కేటాయించిన పోస్టును ఓసి కులానికి చెందిన వెంకటేష్ కు నియామకం చేశారు. రిజర్వేషన్ ప్రకారంగా నియామకాలు జరిగి ఉంటే పదవ తరగతిలో 350 మార్కులు సాధించిన తనకే ఉద్యోగం వచ్చేదని, ఓబీసీ పోస్టును వెంకటేష్ తప్పుడు సర్టిఫికెట్లను సృష్టించి తనకు రాకుండా అక్రమ మార్గంలో ఉద్యోగం పొందాడు. ఈ విషయంపై అన్ని ఆధారాలతో 2020 నుంచి ఇప్పటి వరకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఏ ఒక్కరూ కూడా పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై తాను గట్టిగా మాట్లాడినందుకు తపాలా శాఖ ఉన్నతాధికారులు ఉన్న ఉద్యోగం నుంచి సైతం తీసేశారని బోరున విలపించింది. అక్రమ మార్గంలో ఉద్యోగం పొందిన వెంకటేష్ ఇప్పటికి సైతం లేపాక్షి మండలం మామిడి మాకులపల్లి బ్రాంచ్ పోస్ట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి న్యాయంగా తనకు రావలసిన ఉద్యోగాన్ని ఇప్పించాలని తపాలా శాఖ ఎస్.పి.విజయ్ కుమార్ ను కోరింది. ఈ విషయంపై తపాలా శాఖ ఎస్పీ మాట్లాడుతూ, ఈ ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపి, పరిశీలన చేసి ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

## జర్నలిస్టులే ఆత్మబంధువులై అంతిమ వీడ్కోలు

- – నందినేని దేవప్రసాద్ కు కన్నీటి వీడ్కోలు
- – పార్థివ దేహం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి వితరణ
- –జనసంద్రంగా పాల్గొన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఆత్మీయులు, అభిమానులు

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, అనంతపురము ప్రెస్ క్లబ్ పెద్దదిక్కు, పెద్దాయనగా పేరు పొందిన నందినేని దేవ ప్రసాద్(68)కు జర్నలిస్టులందరూ ఆత్మబంధువులై ఐక్యంగా అంతిమ యాత్ర నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 6వ తేదీ సాయంత్రం తుది శ్వాస వదిలిన ఆయన పార్థివదేహాన్ని ఆత్మీయులు స్థానిక జిల్లా ప్రెస్క్లబ్ నందు సందర్శనార్థం ఉంచారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ నుంచి జర్నలిస్టులు ఐక్యంగా అంతిమయాత్రను ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ కమిటీ మేరకు దేవప్రసాద్ పార్థివదేహాన్ని అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించారు. ఉదయం 10:30 గంటలకు ప్రెస్ క్లబ్ వద్ద నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, తెలుగు తల్లి విగ్రహం మీదుగా ప్రభుత్వ వైద కళాశాలకు చేరుకుంది. అక్కడ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు , సిబ్బంది సీనియర్ జర్నలిస్టులు టి.రామాంజనేయులు, భోగేశ్వర్ రెడ్డి, కేపి.కుమార్, ఆజాద్, పయ్యావుల ప్రవీణ్, పతకమూరి నాగరాజు, రేపటి రామాంజనేయులు, చౌడప్ప, పూలశెట్టి చలపతి, ఆనంద వర్ధన్, మార్కండేయులు, ప్రభాకర్ నాయుడు, అన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాల బ్యూరోలు, పాత్రికేయులు సమక్షంలో దేవప్రసాద్ మృతదేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించడం జరిగింది. దేవ ప్రసాద్ కు అత్యంత సన్నిహితులుగా ఉంటూ ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షించిన, అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఆర్ టి వి నాయుడు, వీడియో జర్నలిస్టు సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు శ్రీరాములు, జంబుల రమేష్ రెడ్డి, తదితరులు అంతిమ సంస్కారానికి అవసరమైన ఏర్పాట్లను అందరి సహకారంతో చేశారు. వీరు అందించిన సేవలను ప్రతి ఒక్కరు కొనియాడారు. జర్నలిస్టులు స్ఫూర్తిదాయకంగా స్పందించిన తీరుపై ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు. పార్టీ వీడియో జర్నలిస్ట్ సుధాకర్ సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్, పుట్టపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ తదితరులు వైద్య కళాశాల వద్ద దేవప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంతకు ముందు ప్రెస్ క్లబ్లో ఎమ్మెల్యేలు పరిటాల సునీత కాల్వ శ్రీనివాసులు, పరిటాల శ్రీరామ్ తదితరులు దేవప్రసాద్ పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677